www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

గురువారం, 6.06.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 234

## మెట్రో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం

- రైళ్లు ఆగిపోవడంతో ప్రయాణికులకు ఉక్కపోత
- మెట్రో సిబ్బందితో ప్రయాణికుల వాగ్వాదం

3






## కేసీఆర్ రాజకీయ జూదగాడు

- బీఆర్ఎస్ చేసిన కుట్రతోనే కాంగ్రెస్ 8 చోట్ల ఓడింది
- 100 రోజుల్లోనే ప్రజలు పాలనకు పట్టం కట్టారు
- బీజేపీ గెలుపునకు బీఆర్ఎస్ నేతల కృషి
- సిద్దిపేటలో బీజేపీకి మెజార్టీ వెనుక హరీష్ రావు
- ఎన్డీయే కూటమికి ప్రజలు బుద్ధి చెప్పారు
- గెలుపు ఓటములకు తానే బాధ్యత తీసుకుంటా
- సీఎం రేవంత్ రెడ్డి

2



# ప్రధానమంత్రి అభ్యర్థిగా మోడీ

- ఢిల్లీలో ఎన్డీఏ కూటమి సమావేశం
- ప్రభుత్వ ఏర్పాటుపై కీలక చర్చ
- అండగా నిలిచిన బాబు, నితీశ్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో :** ఢిల్లీలోని నరేంద్ర మోదీ నివాసంలో ఎన్డీయే కూటమి సమావేశం ముగిసింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుపై కూటమి పార్టీలు సుదీర్ఘంగా చర్చించాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీనియర్ నేతలు అమిత్‌షా, నితిన్ గడ్కరీ ఈ భేటీకి హాజరయ్యారు. కూటమి పార్టీల తరఫున జేడీయూ నుంచి నితీశ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నుంచి చంద్రబాబు నాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ప్రభుత్వ ఏర్పాటుపైనా ముఖ్య నేతలంతా చర్చించారు. ఎన్నికల ఫలితాలపై పాటుగా తాజా రాజకీయ పరిస్థితులపై నేతలు చర్చించారు. మరోవైపు.. రాష్ట్రపతిని కలిశారు ఎన్డీఏ పక్ష నేతలు. రాష్ట్రపతిని

▶...మిగతా 2 లో





## ప్రధాని పదవికి.. మోదీ రాజీనామా

2


- ఆమోదించిన రాష్ట్రపతి ముర్ము
- జూన్ 8న మళ్లీ ప్రమాణ స్వీకారం

# మోదీకి వ్యతిరేకంగా జనం తీర్పు

- నైతికంగా ఓడిన మోదీ
- సొంత మెజారిటీలో బీజేపీ విఫలం
- భవిష్యత్ ప్రణాళికపై త్వరలో ప్రకటన
- ఇండియా కూటమి సమావేశంలో ఖర్గే

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తీర్పునిచ్చారని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. ప్రజాతీర్పు వ్యక్తిగతంగా మోదీకి రాజకీయ ఓటమి మాత్రమే కాకుండా నైతికపరమైన ఓటమి కూడా అని అభివర్ణించారు. ప్రధాని మోదీ, ఆయన తరహా రాజకీయలకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అయినప్పటికీ ఆయన (మోదీ) ప్రజాభీష్టాన్ని కాలరాయడానికే కృతనిశ్చయంతో ఉన్నారని విమర్శించారు. ఎన్నికల ఫలితాల అనంతరం

▶...మిగతా 2 లో





## మేడిగడ్డ బ్యారేజీలో సీఎస్ఎంఆర్ఎస్ సంస్థ పరీక్షలు

- మెటీరియల్, మట్టి నమూనాలు సేకరణ




2



## అప్రకటిత విద్యుత్ కోతలు

- హైదర్ నగర్ డివిజన్ లో కరెంటు కోతలు
- పదరాని పాట్లు పడుతున్న స్థానిక ప్రజలు

▶... వివరాలు 3 లో



## పాలకులం కాదు.. సేవకులమని పనిచేస్తాం

ఐదేళ్లలో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయి

- సహజ సంపద విచ్చలవిడిగా దోచుకున్నారు
- విద్యుత్ వ్యవస్థను వైకాపా నాశనం చేసింది
- 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి..ప్రజలపై భారం మోపారు
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

**విశాలభారతి, ఆంధ్రప్రదేశ్ :** ఎన్నికల్లో కూటమికి అఖండ విజయం కట్టబెట్టినందుకు రాష్ట్ర ప్రజలకు మనస్ఫూర్తిగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. మీడియా సహా ప్రజలందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. తన సుదీర్ఘ రాజకీయ

▶...మిగతా 2 లో

## ఎమ్మెల్యేగా పూర్తి జీతం తీసుకుంటా... అది నా బాధ్యత

- ఆ డబ్బు ముట్టుకున్నప్పుడల్లా బాధ్యత గుర్తురావాలి
- ప్రజలు తనను చొక్కా పట్టుకొని నిలదీయొచ్చు
- జనసేన ఎమ్మెల్యేలతో పవన్ సమావేశం

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ :** 'ప్రతి రూపాయికి ప్రజలు రేపొద్దున నన్ను చొక్కా పట్టుకొని నిలదీయాలి. నీకు డబ్బులిచ్చాం, మా ట్యాక్స్ పేయిడ్ మనీతోని. నువ్వెందుకు పనిచేయట్లేదు అని ప్రజలకు హక్కు ఉండటం కోసం నేను డబ్బు తీసుకుంటాను. ఆ డబ్బు ప్రజల రక్తం, చెమట, స్వేదం నుంచి వచ్చింది. ఆ డబ్బు ముట్టుకున్నప్పుడల్లా నాకు బాధ్యత గుర్తురావాలి'అని జనసేన అధ్యక్షుడు, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ అన్నారు. కొంత మంది ఆదర్శ నేతల మాదిరిగా ఒక్క రూపాయి జీతం తాను

▶...మిగతా 2 లో





Vishalabharathi Telugu Daily
విశాల భారతి
GENERAL NEWS
www.ishalabharathi.comy
epaper: vishalabharathi.comy
జనరల్ న్యూస్

గురువారం
6,06,2024
హైదరాబాద్

# కేసీఆర్ రాజకీయ జూదగాడు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** వంద రోజుల కాంగ్రెస్ పాలనకు ప్రజలు పట్టం కట్టారని, మమ్మల్ని ఆశీర్వదించిన తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



బుధవారం ఆయన నివాసం వద్ద ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్ల శాతం పెరిగిందని, తమ రెఫరెండంకు ప్రజలు మద్దతు తెలిపారన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం పోరాడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. కార్యకర్తలు తమ గౌరవాన్ని నిలబెట్టారన్నారు. బీజేపీ కోసం బీఆర్ఎస్ నాయకులు అవయవదానం చేసారని, బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు ఎంతో కృషి చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆత్మ బలిదానం చేసుకుందన్నారు. 7 నియోజక వర్గాల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయిందని, పార్టీ పెట్టినప్పటి నుంచి బీఆర్ఎస్ పార్టీకి సిద్దిపేటలో మెజారిటీ వచ్చిందని, సిద్దిపేటలో హరీష్ రావుకు పూర్తి పట్టున్నప్పటికీ తమ ఓట్లు బీజేపీకి వేయించారని, బీఆర్ఎస్ చేసిన కుట్రతోనే కాంగ్రెస్ 8 చోట్ల ఓడిపోడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## మోదీకి కాలం చెల్లింది

మోదీ గ్యారంటీకి ఉన్న వారంటీ అయిపోయిందని, ఆయన కాలం చెల్లిపోయిందని, మోదీ చరిష్మాతో ఎన్నికలకు వెళ్లిన ఎన్డీయే కూటమికి ప్రజలు బుద్ధి చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలు తిరస్కరించిన మోదీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయనకు విలువలు ఉంటే ప్రధాని పదవి నుండి హుందాగా తప్పుకోవాలన్నారు. ఈరోజు నుంచి మరో రెండు గంటలు అదనంగా పని చేస్తామని, రాష్ట్రంలో ఏ సీటు గెలిచినా, ఏ సీటు ఓడినా తనదే బాధ్యత అని రేవంత్ రెడ్డి అన్నారు. గెలుపు ఓటములు తానే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. తమకు వచ్చిన ఫలితాలు ఉగాది పచ్చడి లాగా ఉన్నాయని, వాటిని స్వీకరిస్తున్నానని అన్నారు. కేసీఆర్ బీజేపీతో బేరసారాలు చేసుకుంటున్నారని, ఆత్మ ప్రబోధానుసారం బీఆర్ఎస్ నాయకులు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కేసీఆర్ రాజకీయ జూదగాడని, ఆయన రాజకీయాల్లో ఉన్నన్ని రోజులు ఇలాంటి కుట్రలు చేస్తూనే ఉంటారని విమర్శించారు. ప్రపంచంలోనే అత్యంత అవినీతి పరుడు కేసీఆర్ అని ఆయనతో బీజేపీ స్నేహం ఎలా చేస్తోందని ప్రశ్నించారు. ఏపీలో ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటామని, ఏపీతో ఉన్న ఆస్తులు, నీటి పంపకాలను చర్చించి పరిష్కరించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌కు భారీ ఊరట

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్‌కు భారీ ఊరటనే ఇచ్చాయి. రాష్ట్రంలోని 17 లోక్‌సభ సీట్లలో మెజారిటీ స్థానాలు దక్కక పోయినా, బీజేపీకి సమాన స్థాయిలో సీట్లు దక్కించుకుని గౌరవప్రద స్థానంలో నిలిచింది. ఈ ఎన్నికల్లో 9 నుంచి 12 సీట్లు గెలుచుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా వెల్లడించారు. అయితే ఆ అంచనాలకు ఒకటి తక్కువగా 8 సీట్లను కాంగ్రెస్ దక్కించుకుంది. వీటిలో నల్లగొండ, ఖమ్మం, భువనగిరి, మహబూబాబాద్, పెద్దపల్లి, వరంగల్ సీట్లలో అభ్యర్థులు లక్షకుపైగా మెజారిటీ సాధించారు. నాగర్‌కర్నూల్‌లో 90వేల పైచిలుకు, జహీరాబాద్‌లో 50వేల పైచిలుకు మెజారిటీ లభించింది. మహబూబ్‌నగర్ సీటును స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయింది. మెదక్, సికింద్రాబాద్‌లోనూ 50వేల లోపు ఓట్ల తేడాతోనే ఓటమిపాలైంది. వాస్తవానికి లోక్‌సభ ఎన్నికలు రేవంత్ ప్రభుత్వానికి పరీక్షగా మారాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి అంతా తానై రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి ప్రచారం చేశారు. మంత్రులూ తమకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన నియోజకవర్గాల్లో శక్తి వంచన లేకుండా కృషి చేశారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు తాము అంచనా వేసిన దానికంటే ఎక్కువగా బీజేపీకి బదిలీ అయ్యాయని, దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లకు పరిమితమైన బీజేపీ.. లోక్‌సభకు వచ్చే సరికి ఏకంగా 8 సీట్లు దక్కించుకోగలిగిందని కాంగ్రెస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి... కాంగ్రెస్ పార్టీ ఎంపీలుగా విజయం సాధించిన నాయకులు ఇవాళ సీఎం రేవంత్ రెడ్డిని హైదరాబాద్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ కడియం కావ్య, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, మంత్రులు కొండా సురేఖ, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని నాయకులు శాలువాలతో, జ్ఞాపికలతో సన్మానించారు. ఎంపీలుగా గెలిచిన నాయకులను, వారిని గెలిపించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యేలను, ఇంఛార్జి మంత్రులను, నియోజక వర్గా ఇంఛార్జిలను ముఖ్యమంత్రి అభినందించారు. అధికార పార్టీ ఎంపీలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు..

# ప్రధానమంత్రి అభ్యర్థిగా మోడీ

మొదటిపేజీ తరువాయి :

కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరారు. ఇక జూన్ నెల 8న కర్తవ్య పథ్‌లో ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేయనున్నారు నరేంద్ర మోదీ. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) సమావేశంలో నరేంద్ర మోడీని ప్రధానమంత్రి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఎన్డీయే భేటీ అనంతరం ప్రధాని అభ్యర్థిగా నరేంద్ర మోదీనే ఖరారైన సంగతి తెలిసిందే. నిజానికి మంగళవారం (జూన్ 4) లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఎన్డీయే కూటమి ఖాతాలో 293 సీట్లు వచ్చాయి. కాగా, భారత కూటమి 234 సీట్లతో సరిపెట్టుకుంది. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత 24 గంటల పాటు ప్రభుత్వంపై ఉత్కంఠకు తెరపడింది. ఎన్డీయే కూటమి సమావేశంలో బీజేపీ సహా 16 పార్టీల నేతలు పాల్గొన్నారు. ఏకగ్రీవంగా ఎన్డీయే అధినేత నరేంద్ర మోదీని నాయకుడిగా ఎన్నుకున్నారు. మోదీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం పేదలు, మహిళలు, యువత, రైతులు, దోపిడీకి గురవుతున్న అణగారిన వర్గాలకు, అణచివేతకు గురైన భారతీయ పౌరులకు సేవ చేయడానికి కట్టుబడి ఉండాలని నిర్ణయించారు. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా



భారతదేశం సర్వతోముఖాభివృద్ధి కోసం భారతదేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తూనే ఉండాలని తీర్మానించారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి వరుసగా మూడవసారి అధికారాన్ని పొందేందుకు సిద్ధంగా ఉంది. లోక్‌సభ ఫలితాలను బట్టి చూస్తే, నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 291 లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకుంది. అయితే భారత కూటమికి 234 స్థానాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అధికార కూటమి సిద్ధంగా ఉన్నప్పటికీ, మెజారిటీ మార్కు 272కి తగ్గింది. ఇది 2019లో స్వతంత్రంగా బీజేపీ 303 సీట్లు సాధించింది.

# మోదీకి వ్యతిరేకంగా జనం తీర్పు

మొదటిపేజీ తరువాయి :

భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు 'ఇండియా' కూటమి నేతలు శుక్రవారం సాయంత్రం ఖర్గే నివాసంలో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో సహా 30 మందికి పైగా నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మల్లికార్జున్ ఖర్గే సమావేశాన్ని ప్రారంభిస్తూ, లోక్‌సభ ఎన్నికల్లో ఐక్యంగా, దృఢ సంకల్పంతో పనిచేసిన 'ఇండియా' కూటమి నేతలు అభినందించారు. నరేంద్ర మోదీపై ప్రజల సెంటిమెంట్ గణనీయంగా మారినట్టు 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు విస్పష్టంగా తెలిపాయని అన్నారు. మోదీ నాయకత్వంపైనే ఎన్నికల ప్రచారం భారీగా జరిగినప్పటికీ, ఆయన



పేరు, ఇమేజ్‌పై ప్రచారం సాగించినప్పటికీ బీజేపీకి సొంతంగా మెజారిటీ సాధించడంలో విఫలమైందని, తద్వారా మోదీ నాయకత్వాన్ని ప్రజలు తోసిపుచ్చినట్టు చాలా స్పష్టంగా తేలుతోందని అన్నారు. "మోదీకి ఇది వ్యక్తిగతంగా రాజకీయ ఓటమి మాత్రమే కాదు. నైతికపరమైన ఓటమి కూడా. వాళ్ల (బీజేపీ) అలవాట్లు ఏమిటో మనందరికీ తెలుసు. ప్రజాభిప్రాయాన్ని తిరస్కరించేందుకు ఏమి చేయాలో అవన్నీ చేస్తారు. రాజ్యాంగ విలువలు, రాజ్యాంగం ప్రసాదించిన ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయాన్ని పరిఢవిల్లేలా చేసేందుకు కృషి చేసిన ఇండియా కూటమి పార్టీలను స్వాగతిస్తున్నాం" అని ఖర్గే చెప్పారు.

### 33 మంది నేతలు హాజరు

'ఇండియా' కూటమి సమావేశంలో కాంగ్రెస్ నేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో పాటు శరద్ పవార్ (ఎన్‌సీపీ), సుప్రియా సూలే (ఎన్‌సీపీ), ఎంకే స్టాలిన్ (డీఎంకే), టీఆర్ బాలు (డీఎంకే), అఖిలేష్ యాదవ్ (ఎస్పీ), రామ్‌గోపాల్ యాదవ్ (ఎస్పీ), అభిషేక్ బెనర్జీ (టీఎంసీ), అరవింద్ సావంత్ (శివసేన-యూబీటీ), తేజస్వి యాదవ్ (ఆర్జేడీ), సంజయ్ యాదవ్ (ఆర్జేడీ), సీతారాం ఏచూరి (సీపీఎం), సంజయ్ రౌత్ (శివసేన-యూబీటీ), డి.రాజా (సీపీఐ), ఛంపాయ్ సోరెన్ (జేఎంఎం), కల్పానా సోరెన్ (జేఎంఎం), సంజయ్ సింగ్ (ఏఏపీ), రాఘవ్ చద్దా (ఏఏపీ), దీపక్ భట్టాచార్య (సీపీఐ-ఎంఎల్), ఒమర్ అబ్దుల్లా (జేకేఎన్‌సీ), సయ్యిద్ సిద్ధిఖి అలి సాహిబ్ థాంగల్ (ఐయూఎంఎల్), పీకే కున్హలికుట్టీ (ఐయూఎంఎల్), జోష్ కె మణి (కేసీ-ఎం), తిరు తోల్ తిరుమావళవన్ (వీసీకే), ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్ (ఆర్ఎస్‌పీ), డాక్టర్ ఎంహెచ్ జవహిరుల్లా (ఎంఎంకే), జి.దేవరాజ్న్ (ఏఐఎఫ్‌బీ), తిరు ఈఆర్ ఈశ్వరన్ (కేఎండీకే), డి.రవికుమర్ (వీసీకే) హాజరయ్యారు.

# పాలకులం కాదు.. సేవకులమని పనిచేస్తాం

మొదటిపేజీ తరువాయి :

జీవితంలో ఈ ఐదేళ్ల తరహా ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. ఐదేళ్లలో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయని చెప్పారు. సహజ సంపద విచ్చలవిడిగా దోచుకున్నారన్నారు. తాము మిగులు విద్యుత్ తీసుకొస్తే వైకాపా నాశనం చేసింది. 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచేసి ప్రజలపై భారం మోపారని వివరించారు.

## చరిత్రాత్మక ఎన్నికలు

వైసీపీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ ఎలా ఇబ్బంది పడ్డాయో చూశాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలన్నదే మా ధ్యేయం. భావితరాల భవిష్యత్తు కోసం ముందుకెళ్లాం. రాజకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదు. దేశం, ప్రజాస్వామ్యం, పార్టీలు శాశ్వతం. పార్టీలు కూడా సక్రమంగా పనిచేస్తే మళ్లీ ప్రజలు ఆదరిస్తారు. ఇంత చరిత్రాత్మకమైన ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు. అమెరికాలో ఉండే వ్యక్తి కూడా తపనతో వచ్చి పనిచేశారు. పక్క రాష్ట్రాల్లో కూలీ పనులకు వెళ్లిన వ్యక్తులు కూడా వచ్చి ఓటు వేశారు. టీడీపీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఎన్నికలు ఇవి. ఎన్టీఆర్ పార్టీ పెట్టినపుడు 1983లో 200 సీట్లు వచ్చాయి. మళ్లీ ఇప్పుడు ఊహించని విధంగా ఫలితాలు వచ్చాయి. కూటమికి 55.38 శాతం ఓట్లు వచ్చాయి. 45.60 శాతం టీడీపీకి, 39.37 శాతం వైసీపీకి వచ్చాయి. అవినీతి, అరాచకాలతో పనిచేసినందునే ఆ పార్టీకి ఇలాంటి గతి పట్టింది.

## కార్యకర్తల త్యాగాల ఫలితమే


ఈ ఐదేళ్లూ మా కార్యకర్తలు చాలా మంది ఇబ్బంది పడ్డారు. వారు కంటినిండా నిద్రపోలేదు. ప్రాణాలతో ఉండాలంటే జై జగన్ అనాలని హింసించారు. జై తెలుగుదేశం.. జై చంద్రబాబు అంటూ ప్రాణాలు వదిలిన పరిస్థితిని చూశాం. కార్యకర్తల త్యాగాల ఫలితమే ప్రజాస్వామ్యాన్ని కాపాడింది. మీడియా కూడా ఐదేళ్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. ప్రజాస్వామ్యమే సిగ్గుతో తల దించుకునే ఘటనలు జరిగాయి. ఎవరినైనా.. ఏదైనా చేయొచ్చని దాడులు చేశారు. విశాఖపట్నం వెళ్తే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను వెనక్కి పంపించేశారు. కేసులు ఎందుకు పెట్టారని ఎవరైనా అడిగితే అరెస్ట్ చేశారు.

## ప్రజల్లోకి బలంగా మ్యానిఫెస్టో

మేం పాలకులం కాదు.. సేవకులమని పనిచేస్తాం. మా ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజల్లోకి బలంగా వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలడానికి వీల్లేదని పవన్ పట్టుబట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన కృషి చేశారు. పవన్‌తో పాటు కూటమిలో బీజేపీ భాగస్వామ్యమైంది. ఎలాంటి పొరపాటు లేకుండా మేమంతా కలిసి పనిచేశాం. ఎన్డీయేలో భాగస్వాములుగా బాధ్యతతో ముందుకెళ్లాం. సమష్టి కృషితోనే అనూహ్య విజయం సాధించగలిగామని చంద్రబాబు అన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీలో సీఎస్ఎంఆర్ఎస్ సంస్థ పరీక్షలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో సెంట్రల్ సాయిల్ మెటీరియర్ రీసెర్చ్ స్టేషన్ నిపుణుల బృందం పరీక్షలను ప్రారంభించింది. ఎన్డీఎస్ఏ సూచనల మేరకు ఏ ఏ పరీక్షలు నిర్వహించాలో, ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో తెలుసుకోవడానికి దిల్లీకి చెందిన సీఎస్ఎంఆర్ఎస్ సంస్థతో పరీక్షలు చేయించాలని సూచన చేసింది. ఈ మేరకు ఆ సంస్థ మేడిగడ్డ బ్యారేజీకి చేరుకొని పరీక్షలు ప్రారంభించింది. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ఉపయోగించిన మెటీరియల్, మట్టి నమూనాలను సేకరిస్తుంది. బ్యారేజీ కుంగిన పియర్ల ప్రాంతంలో 12, 13 పియర్ల వద్ద 25 ఫీట్ల మేర డ్రిల్ చేసి పరీక్షలు నిర్వహిస్తుంది. భూ



భౌతిక పరీక్షలను సాంకేతిక నిపుణులు పర్యవేక్షిస్తున్నారు. ఈ బృందం మూడు రోజుల వరకు పరీక్షలు చేపట్టనుంది.

# ప్రధాని పదవికి మోదీ రాజీనామా

**విశాలభారతి, నేషనల్ బ్యూరో :**

ప్రధానమంత్రి పదవికి నరేంద్ర మోదీ రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని స్వయంగా వెళ్లి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూకు అందిం చారు. దీంతో వెంటనే ప్రధాని రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ క్ర మంలోనే ఎన్నికల్లో మరోసారి గెలిచి న నేపథ్యంలో ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూను కోరారు. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో మోదీ జూన్ 8న మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన ప్రధాని మోదీ.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూను కలిసి తన రాజీనామా లేఖను ఇచ్చారు. దీంతో ప్రధాని రాజీనామా ను రాష్ట్రపతి ఆమోదించారు. ప్రస్తుత 17వ లోక్‌సభను కూడా రద్దు చేయాలని ప్రధాని మోదీ సిఫార్సు చేయగా.. దానికి కూడా రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. జూన్ 4న వెలు వడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి 240 సీట్లు రాగా.. ఎన్డీయే కూటమి సాధారణ మెజార్టీకి అవసర మైన 272 సీట్ల కంటే ఎక్కువ స్థానా ల్లోనే జయకేతనం ఎగురవేసింది. దీంతో ఎన్డీయే వరుసగా మూడోసారి అధికార పగ్గాలు చేపట్టనుంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత లోక్‌సభను రద్దు చేసి.. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూను మోదీ కోరారు. అయితే ప్రస్తుత లోక్‌సభ పదవీ కాలం జూన్ 16 వ తేదీతో ముగియనుంది. అంత కుముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో భేటీ అయిన కేంద్ర మంత్రిమండలి.. 17వ లోక్‌సభ రద్దుకు సిఫార్సు చేసింది. మరోవైపు.. మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేసేందుకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. ఈ నెల 8 వ తేదీన ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

## ఎమ్మెల్యేగా పూర్తి జీతం తీసుకుంటా... అది నా బాధ్యత

మొదటిపేజీ తరువాయి :

తీసుకోనని జనసేనాని పరోక్షంగా చెప్పారు. అయితే, అంతకు వెయ్యింతలు ప్రజలకు ఇస్తానని జనసేనాని చెప్పారు. జవాబుదారీ ప్రభుత్వం అంటే ఎలా ఉంటుందో.. ప్రజలకు చేసి చూపిస్తామని పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో బుధవారం ఉదయం పార్టీ ఎమ్మెల్యేలతో పవన్ కళ్యాణ్‌ను మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాల్లో జనసేన పార్టీ 21 స్థానాల్లో పోటీ చేయగా.. 21 స్థానాల్లోనూ విజయం సాధించారు. జనసేన తరఫున ఎమ్మెల్యేలుగా ఎన్నికైన నేతలందరూ పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చి పవన్ కళ్యాణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'భవిష్యత్తులో ఎమ్మెల్యే అయితే ఎలా చేయాలని చాలా చాలా అనుకున్నాను. జీతం తీసుకోవాలా? వద్దా అనేది కూడా ఆలోచించాను. అది వేరే విషయం. జవాబుదారీ ప్రభుత్వం ఎలా ఉంటు ందో చూపిద్దాం. బలమైన వ్యవస్థను నడిపే వాళ్లు ఎలా ఉంటారు, చట్టాలు చేసే వాళ్లు ఎలా ఉంటారో ప్రజలకు చూపిద్దాం' అని పవ న్ కళ్యాణ్ అన్నారు. భవిష్యత్తులో రాజకీయ నాయకుడు అవ్వాలని యువత ఒక స్ఫూర్తి తీసుకునేవిధంగా పనిచేసి చూపిద్దామని జనసేన ఎమ్మెల్యేలకు పవన్ కళ్యాణ్ పిలుపు ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పనిచేయాలని గత కొంతకాలంగా శ్రమించారు. పవన్ కళ్యాణ్ పడిన శ్రమను గుర్తించిన ప్రముఖులు ఆయణ్ని అభినందనలతో ముంచెత్తుతున్నారు. మరోవైపు.. ఎన్డీయే కూటమిలో టీడీపీ, జనసేన కీలకం కానున్నాయి. ఢిల్లీలో బుధవారం సాయంత్రం జరుగుతున్న ఎన్డీయే సమావేశంలో పాల్గొనేందుకు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ బయల్దేరి వెళ్లారు. కేంద్రంలో మంత్రివర్గంలో ఈసారి ఏపీ నుంచి పలువురికి చోటు దక్కే అవకాశం ఉంది.

# విశాల భారతి ఎఫెక్ట్ .. కదిలిన అధికారులు





- కల్తీ ఆహారాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు
- ఫుడ్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు
- పలు హోటళ్లల్లో, బేకరీ షాపుల్లో నిల్వ పదార్థాలు విక్రయాలు

**వనపర్తి విశాల భారతి :** రోజు రోజు పెరుగుతున్న జనాభా , ప్రజల అవసరాలకు అనుగుణంగా పుట్టగొడుగులా వెలుస్తున్న హోటల్స్, బేకరీలను ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆహార నిబంధనలు, నాణ్యత పరిమాణాలు పాటించని హోటల్స్, బేకరీలు ,అరేబియన్ మండి , భోజనం హోటలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ హెల్త్ స్టాండర్డ్స్ అసిస్టెంట్ సమన్వయంతో తనిఖీలు చేపట్టారు. ఫ్రిజ్ లో నిల్వ చేసిన పదార్థాలను సంబంధించివి వెలుగులోకి వచ్చాయి. కొన్ని రోజుల క్రితం "కల్తీ ఆహారంతో విషతుల్యం" అనే శీర్షిక విశాల భారతి దినపత్రికలో ప్రచురించడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించారు. జిల్లా కేంద్రంలోని నాణ్యత పరిమాణాలు, ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించని హోటల్స్, బేకరీలు, భోజనం హోటల్ ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్ లేని, అపరిశుభ్రతమైన వాతావరణంలో నిర్వాణ చేస్తున్న వ్యాపారస్తులపై నోటీసులు జారీ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులకు నిల్వపదార్థాలను శాంపిల్స్ టెస్టింగ్ కోసం సీజ్ చేశారు.

### నిబంధనలు పాటించని వారిపై చర్యలు..

వ్యాపారులు మటన్, చికెన్, బిర్యానీ, ఫాస్ట్ ఫుడ్ ఫాస్ట్ , కుళ్ళిపోయిన కూరగాయలు, ఆకుకూరలు వంటివి ఫ్రిజ్ లో నిల్వచేసి పదార్థాలను, బేకరీ షాపుల్లో ఎక్స్పైరి డేట్ లేకుండా విక్రయించే వాటిపై చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి నీలిమా నిర్వాహకులను హెచ్చరించింది. నాణ్యత పరిమాణాలు, ఫుడ్ సేఫ్టీ నిబంధనలో పాటించి ప్రజలకు అవసరమైన తినే ఆహారం నుంచి నాణ్యమైన మాంసం వరకు విక్రయించాలన్నారు. లేనియెడల యజమానులపై ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ నిబంధనల ప్రకారం షాపులను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీ చేసిన వాటిల్లో అరేబియన్ మండి, ఆర్యవైశ్య హోటల్, అయ్యంగారి బేకరీ, ఆహా హోటల్, తులసి బేకరీలో భారీగా జరిమానాల విధించి, నోటీసులు జారీ చేశారు. ఈ తనిఖీలలో ఫుడ్ సేఫ్టీ సిబ్బంది జావేద్, మున్సిపాలిటీ హెల్త్ అసిస్టెంట్ శివ, మున్సిపల్ జవాన్లు మన్యం, రమేష్, మునిస్వామి, బాలరాజు లు ఉన్నారు.



కల్తీ ఆహారంతో విషతుల్యం..

- విచ్చలవిడిగా బిర్యానీ సెంటర్ల నిర్వహణ
- ఎవరి అనుమతులు లేకుండా.. యదేచ్ఛగా వ్యాపారాలు
- జాడలేని కల్తీ నిరోధక శాఖ అధికారులు

విశాల భారతి

Main Edition Page 6 20 May 2024

https://epaper.vishalabharati.com/clip/35615

# సమగ్రశిక్షలో 61ఏండ్లు నిండిన వాళ్ళను తీసుకోవద్దు

- ఉత్తర్వులు జారీ చేసిన స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్

విశాలభారతి,స్టేట్ బ్యూరో : రాష్ట్ర సమగ్ర శిక్షలో పలు కేటగిరీల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేసే పోస్టులకు 61 ఏండ్లు నిండకూడదని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. ఈమేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలోని అన్ని జిల్లాల డీఈవోలు, ఈవో, డీపీవోలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరానికి గాను 61 ఏండ్లు నిండిన ఎవరినీ తీసుకోవద్దని ఉత్తర్వుల ద్వారా స్పష్టంచేశారు. ఈ విద్యాసంవత్సరం టైం పీరియడ్ లో 61 ఏండ్ల లోపు ఉన్నవారిని తీసుకున్నాక 61 ఏండ్లు భర్తీ అయితే ఆ సమయం నుంచి వారిని తొలగించవచ్చని స్పష్టంచేశారు.

# అప్రకటిత విద్యుత్ కోతలు



- హైదర్ నగర్ డివిజన్ లో కరెంటు కోతలు
- పదరాని పాట్లు పడుతున్న స్థానిక ప్రజలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి :** గ్రేటర్ హైదరాబాద్ లో విధిస్తున్న అప్రకటిత కరెంటు కోతలతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు.ఓ వైపు మండుతున్న ఎండలు, మరోవైపు కరెంటు ఎప్పుడు ఉంటుందో,ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.గత కొన్ని రోజులుగా జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 40 డిగ్రీల సెల్సియస్ కు పైగా ఉష్ణోగ్రతలు నమోదౌతున్నాయి.వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది.వడగాల్పులు వీస్తున్నాయి.అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దు, ఇంటి పట్టునే ఉండండి, బయటకు వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోండి అంటూ ప్రతినిత్యం వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తుండగా ప్రజలు ఇండ్లలో కూడా ఉండలేని విధంగా కరెంటు కోతలు ఉంటున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండడం, గంటల పాటు విద్యుత్ అధికారులకు ఫోన్లు చేసినా పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. దీనికి తోడు అకాల వర్షాలు, గాలులతో పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోతుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

### అనధికారికంగా కోతలు..!

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పిన ప్రభుత్వం కొన్నేళ్ల పాటు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉంది.ఇటీవల కాలంలో నగరవ్యాప్తంగా తరచుగా కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. అనధికారికంగా కోతలు విధిస్తున్నారు.ఓ వైపు ప్రభుత్వం నిరంతర విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ వాస్తవానికి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. అంతరాయానికి కొంత మంది అధికారులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ నిలిపి వేస్తున్నామని చెబుతున్నారు.ఇలా నగరంలోని చాలా ప్రాంతాలలో అనేక మార్లు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తుండడం పరిస్థితికి అద్దం పడుతుండగా వినియోగదారులకు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితులు ఉన్నాయి.

### స్పందించని అధికారులు..?

ప్రస్తుతవేసవిలో జీహెచ్ఎంసీ పరిధిలో తరచుగా విద్యుత్ కోతలు ఉంటుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.వీఐపీలు, సంపన్నులు ఉండే ప్రాంతాలలో ఒకవేళ ఏదేని సాంకేతిక కారణాలతో సరఫరా నిలిచిపోతే వెంటనే పునరుద్ధరిస్తున్న అధికారులు ఇతర ప్రాంతాలలో పట్టించుకోవడంలేదు.గంటల పాటు విద్యుత్ లేకపోవడంతో ప్రజలు తీవ్రఇబ్బందుల పాలవుతున్నారు.ఫ్యూజ్ ఆఫ్ కాల్ తో పాటు ఏఈ, లైన్ మెన్ లకు ఫోన్ చేసినా స్పందించడం లేదని,కొంత మంది అధికారులు అసలు ఫోన్ కూడా ఎత్తకపోవడం పట్ల బస్తీల ప్రజలు మండి పడుతున్నారు. ముఖ్యంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని చాలా బస్తీలలో సమస్య జఠిలంగా ఉంది.ఒక్కో సారి రోజులో పదుల సార్లు విద్యుత్ నిలిచిపోతోంది. హైదరాబాద్ నగరంలో అనధికార కోతలు విధిస్తూనే 24 గంటలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### చెడిపోతున్న గృహోపకరణాలు..

విద్యుత్ సరఫరా హెచ్చుతగ్గులు కూడా ఉండడంతో గృహోపకరణాలు కూడా పాడవుతున్నాయని పలువురు వాపోతున్నారు. తరచుగా కరెంటు వస్తూ, పోతూ ఉండడంతో ఇండ్లలో టీవీలు,రిఫ్రిజిరేటర్లు,ఇతర విద్యుత్ వస్తువులు,పరికరాలు చెడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని గతంలో మాదిరి నిరంతరం కరెంటు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని హైదర్ నగర్ డివిజన్ వాసులు కోరుతున్నారు.

### నిరంతర సరఫరా చేయాలి..

**కమలారెడ్డి, హైదర్ నగర్**



ఇటీవల కాలంలో తరచుగా కరెంటు సరఫరాలో అంతరా యం ఏర్పడుతోంది. అసలే వేసవి కాలం ఎండలు మండు తుండగా ఇలా విద్యుత్ సరఫరా నిలిచిపో తుండడం ఇబ్బం దులకు గురిచేస్తోంది. ముఖ్యంగా మధ్యా హ్నం,రాత్రి సమయా లలో చోటు చేసుకుంటున్న కరెంటు కోతలతో చిన్న పిల్లలు, వృద్ధులు పడరాని పాట్లు పడుతున్నా రు.దీనికితోడు కరెంటు వస్తూపోతూ ఉండడంతో ఇండ్లలో విద్యుత్ తో నడిచే ఉపకరణాలు చెడిపోతున్నాయి.మరో నెల రోజుల పాటు వేసవి ఎండలు ఉండే అవకాశం ఉన్నందున అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుని విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### ఓర్వలేకనే కోతల వివక్ష..

**ఎండీ ఫయాజ్ కాంగ్రెస్ నేత**



గత పాలకుల తేబేదారులు కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తూ.. కాంగ్రెస్ పార్టీని,రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని చూసీ ఓర్వలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. సర్ ప్లస్ కరెంటు ఉండి కూడా విద్యుత్ కోతలు విధిస్తున్నారని మండ్డిపడ్డారు.ఎవరెన్ని కుట్రలు పన్నినా వారి ఆటలు ఇక సాగవని గుర్తుంచుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారుల చర్యలను గమనిస్తున్నారని త్వరలో వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# మెట్రో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** హైదరాబాద్ మెట్రో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. వర్షం, ప్రయాణికుల రద్దీ కారణంగా మియాపూర్– ఎల్బీనగర్ కారిడార్లో ప్రయాణిస్తున్న రైళ్లు నెమ్మదిగా నడుస్తున్నాయి. పంజాగుట్ట, ఎర్రమంజిల్ స్టేషన్లలో కొద్దిసేపు రైళ్లను నిలిపివేశారు. సాంకేతిక కారణంతో మెట్రో రైళ్లను ఆపినట్లు లోకో పైలట్లు ప్రకటించారు. మెట్రో రైళ్లు ఆగిపోవడంతో ఉక్కపోత భరించలేక ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అంతేకాకుండా ఎర్రమంజిల్ స్టేషన్ వద్ద రైలు తలుపులు తెరుచుకోకపోవడంతో పలువురు ప్రయాణికులు అత్యవసర ద్వారం తెరిచి బయటికి వచ్చారు. భాగ్యనగరలో భారీ వర్షం, రహదారిలో ట్రాఫిక్ కారణంగా పెద్ద సంఖ్యలో ప్రయాణికులు మెట్రో రైళ్లను ఆశ్రయించారు. ఇది గమనించిన మెట్రో సిబ్బంది హుటాహుటినా ఆ మార్గంలో ఫ్రీక్వెన్సీ పెంచారు. నిమిషానికి రెండు రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ కారణంగా ఓ రైలులో తలెత్తిన సాంకేతిక సమస్యతో మిగతా రైళ్లన్నీ నెమ్మదిగా కదులుతున్నాయి. ఒక్కో స్టేషన్లో 5 నుంచి 10 నిమిషాలు ఆపేస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఎల్బీనగర్ మెట్రో స్టేషన్లో ఎగ్జిట్ మిషన్లు మొరాయించాయి. దీంతో ప్రయాణికులు బయటకు వెళ్లేందుకు మార్గం లేనందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బయటకి వెళ్లేందుకు తీవ్ర జాప్యంతో కొంత మంది ప్రయాణికులు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. మెట్రో రైళ్లలో సాంకేతిక సమస్యపై ఎండీ కేవీబీ.రెడ్డి స్పందించారు. రైళ్ల రాకపోకలు ఆగిపోయిన 7 నిమిషాల్లో పునరుద్ధరించామని, మియాపూర్ స్టేషన్ దగ్గర కనెక్టవిటీ చేశామని తెలిపారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామని మెట్రో రైలు అధికారులు వివరించారు. నగరంలో భారీ వర్షంతో రోడ్లపైకి నీరు చాలా ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు చాలా నెమ్మదిగా సాగుతున్నాయి. మెట్రోలో వెళితే త్వరగా వెళ్లొచ్చని భావించిన ప్రయాణికులకి సాంకేతిక సమస్యలతో మెట్రో సర్వీసులు నిలిచిపోవడం సమస్యగా మారింది.

# నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్

- మల్కాజిగిరి సీటు ఎందకు అమ్ముకున్నావ్
- రేవంత్ వన్నీ పొంకనాలే..
- పౌరుషం ఉంటే 25 రోజుల్లో కేసీఆర్, హరీశ్ ను అరెస్ట్ చేయాలి
- నేనెవరి దయాదాక్షిణ్యాలతో గెలవలే
- హరీశ్ రావు మద్దతిచ్చారనడం సరికాదు
- భాగ్యలక్ష్మి అమ్మవారిపై ప్రమాణం చేస్తావా?
- ఎంపీ రఘునందన్ రావు
- ముఖ్యమంత్రికి సవాల్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిన దొంగ అని, ఇది యావత్ తెలంగాణ సమాజానికి తెలుసని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘాటు విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత జిల్లాల్లో ఎమ్మెల్సీ, ఎంపీ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోలేని రేవంత్ రెడ్డి పొంకనాలు కొడుతున్నారని మండిపడ్డారు. తాను ఎవరి దయాదాక్షిణ్యాలపై గెలవలేదని పేర్కొన్నారు. మల్కాజిగిరి సీటును ఎంతకు అమ్ముకున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలని రఘునందన్ రావు ప్రశ్నించారు. సిట్టింగ్ సీటు మల్కాజిగిరి ఓడిపోతే మాట్లాడని రేవంత్ రెడ్డికి మెదక్ గురించి ఎందుకని చురకలంటించారు. హరీశ రావు తనకు మద్దతు ఇచ్చారని తప్పుడు ప్రచారం చేయడం సరికాదని ఘాటు విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీశ్ రావును ఎందుకు అరెస్ట్ చేయడంలేదని రఘునందన్ రావు నిలదీశారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి డబ్బులు పంచుతుంటే ఎందుకు ఆపలేకపోయారని ఫైరయ్యారు. ఒక్క పోలీస్ కూడా రేవంత్ రెడ్డి మాట వినడం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రియ మిత్రుడు హరీశ్ రావును సిద్దిపేటలో ఓడించేది బీజేపీయేనని రఘునందన్ రావు జోస్యం చెప్పారు. తాను జై తెలంగాణ అని రోడ్డు ఎక్కిన వ్యక్తినని, ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తినని, తనతో మాట్లాడేటప్పుడు రేవంత్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. హరీశక రావు తనకు ఓట్లు వేయించారని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వచ్చి రేవంత్ రెడ్డి ప్రమాణం చేయాలని రఘునందన్ రావు సవాల్ విసిరారు. నీలం మధు హరీశ్ రావు శిష్యుడు కాదా అని ఆయన పేర్కొన్నారు. నీలం మధును బలిపశువును చేసింది రేవంత్ రెడ్డేనని, హరీష్ రావు, రేవంత్ కలిసి మధును బకరా చేశారన్నారు. రేవంత్ కు తెలంగాణ పౌరుషం ఉంటే.. 25 రోజుల్లో కేసీఆర్, హరీశ్ రావును అరెస్ట్ చేయించాలన్నారు. రేవంత్ రెడ్డి కంటే తాను రెండు ఆకులు ఎక్కువే చదివానని రఘునందన్ రావు తెలిపారు.



# ప్రైమరీ టీచర్ నగేష్ ను సస్పెండ్ చేయాలి

▶▶ ATDO ఎర్రయ్య తక్షణమే స్పందించాలి

▶▶ SFI జిల్లా నాయకులు గంధసిరి జ్యోతిబసు డిమాండ్



**కురవి, విశాలభారతి:** బయ్యారం మండల కేంద్రంలోని ఇస్లాపురం ప్రైమ రీ పాఠశాలలో ఉన్న టీచర్ నగేష్ గత వారం రోజుల క్రితం ఇస్లాపురం హెచ ఎం లాలయ్య కి ఫోన్ చేసి స్కూల్లో ఉం డే మోర్న తీసుకున్నారు. కానీ 5వ తారీఖు బుధవారం రోజున విద్యార్థి లూనావత్ హేమంత్ తండ్రి లూనావత్ నరేష్ నగేష్ కి ఎన్నోసార్లు ఫోన్ చేయ గా వారు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు. తరువాత రోజు దేవేందర్ ఇస్లాపురం టీచర్ నగేష్ కు ఫోన్ చేసి మాట్లా డగా వారి మాటలు వినకుండా వారికి అనుచిత వాక్యాలతో సమాధానం చెప్పి ఏం చేసుకుంటావో చేసుకోపో నువ్వు ఎవరు నాకు ఫోన్ చేయడానికి నాకెందుకు నువ్వు ఫోన్ చేస్తావ్ ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో పో ఏం చేసుకుంటావో చేసుకోపో అని సమాధానం ఇచ్చారు. కావున ఇస్లా పు రం ప్రైమరీ టీచర్ నగేష్ పై తగిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు బెస్ట్ అవైల బుల్ స్కీం కోసం సర్టిఫికెట్ కై అప్లై చేసుకునే విద్యార్థులకు నిమ్మకు నీరెత్తి నట్లుగా వ్యవహరిస్తున్న నగేష్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పిడుగుపాటుకు మూడు దుక్కిటెద్దులు మృతి



**కనకగూడెం, విశాలభారతి :** పిడుగుపాటుకు మూడు దుక్కిటెద్దులు మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కొత్తగూ డెం పంచాయతీ పరిధి కొత్తగూడెం గ్రామంలో బుధవారం చోటుచేసు కుం ది. బాధితులు తెలిపిన వివరాల మేరకు ఎప్పటిలాగే పొలంలో మేత మేస్తు న్న సమయంలో వర్షం కురిసింది. దీంతో అవన్నీ సమీపంలోని చెట్టు కింద కు చేరాయి. ఆ సమయంలో పిడుగు పడడంతో గ్రామానికి చెందిన ఇర్పా రామారావు, మంకిడి బాబు,మంకిడి నారాయణ అనే రైతులకు చెంది న మూడు దుక్కిటెద్దులు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. తమను ప్రభు త్వం ఆదుకోవాలని బాధితులు కోరారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి బాధితులకు నష్టపరిహారాన్ని చెల్లించాలని ఎంపిపి రేగా కాళిక డిమాండ్ చేశారు.

# ఆర్థిక సహాయం చేసిన కురవి ఏఎస్ఐ



**కురవి, విశాలభారతి:** ఒరేయ్ మండల కేం ద్రంలో ఉండే మానసకు తల్లిదండ్రులు లేరు ఈ విషయం తెలుసుకున్న కురవి ఏఎస్ఐ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సదయ్య. మానసకు చదువు కోడానికి ఆర్థిక సహాయం చేయ డం జరిగింది. మానస ను మంచిగా చదివి గొప్ప స్థాయికి ఎదిగేలా చదవాలని సూచి ంచా ఒరు. మానస ఏమైనా పెన్నులు బుక్కు లకు అవసరమైతే నేను ఉన్న అని ఏఎస్ఐ సదయ్య గొప్ప మనసును చాటుకున్నారు.

# పర్యావరణాన్ని కాపాడాలి

▶▶ పాలకుర్తి ఎంపీడీవో రాములు

**పాలకుర్తి, విశాలభారతి:** ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని పాల కుర్తి ఎంపీడీవో రాములు పిలుపునిచ్చారు. బుధారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలు సుం క్షంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని అన్నారు. రా బోయే సమాజాన్ని కాపాడడంలో మనమంతా భాగస్వామ్యం కావాలని అ న్నారు. పర్యావరణాన్ని మనం రక్షిస్తేనే పర్యావరణం మనల్ని రక్షిస్తుందని అ న్నారు. పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు నరకడం, మొక్కలు నాటక పోవడం, ప్లాస్టిక్ వాడడం వల్ల ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంటు ందని అ న్నారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజు రోజు కు పెరిగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, గ్రామ పం చాయతీ సెక్రటరీ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు. మైతే నేను ఉన్న అని ఏఎస్ఐ సదయ్య గొప్ప మనసును చాటుకున్నారు.



# ఏఐటిఎఫ్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**మహబూబాబాద్, విశాలభారతి:** ఆదివాసి ప్రాంతంలోని అడవిని శ్రమశక్తిని, సహజ వనరులను ప్రభుత్వాలు బహుళజాతి కంపెనీలకు దోచిపెడుతున్నాయని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం అన్నారు. జూన్ 9న కొత్తగూడెంలో జరిగే ఆల్ ఇండియా ఆదివాసి ట్రైబల్ ఫోరం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో గంగారం పొడుగు వారి గుంపు బావురు కొండ కాటి నాగారం గ్రామాలలో ప్రచారం జరిగింది. పూణెం బిక్షం అన్న అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ.. అనాది నుండి ఆదివాసీలు నేటివరకు భారతదేశంలో అణిచివేత, పీడనలకు గురై ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడవిని అడవిలోని సంపాదనంతా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి ఫాసిస్ట్ మతోన్మాద మోడీ ప్రభుత్వం నూతన అడవి సంరక్షణ నియమాలను తీసుకు వచ్చిందని అన్నారు. అడవి నుంచి ఆదివాసులను వెలగొట్టే కుట్ర ఈ పాలక ప్రభుత్వాలు చేస్తున్నాయని విమర్శించారు. వీటిని వ్యతిరేకించిన ఆదివాసీ మహిళల పై మానభంగాలు, హత్యలు, చిత్రహింసలకు గురి చేస్తున్నారని, పసి పిల్లలు, వృద్ధులను చూడకుండా ఆదివాసి గుడాలపై బాంబుదాడులతో అనేక ఆకృత్యాలకు ప్రభుత్వాలు ఒడిగడుతున్నాయని ఆవేదన చెందారు. ఇటువంటి తరుణంలో దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఆదివాసీలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల సమస్యలను పరిష్కరించడానికి




పోరాటాలు తప్ప మరో మార్గం లేదని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలను సంఘటితం చేసేందుకు జూన్ 9న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పెనక భరత్, కొడుకు వెంకన్న, పూనెం పాపారావు, గ్రామ పెద్దలుతదితర ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

# నాయకులు సేవలు చిరస్మరణీయం

▶▶ ఏరియా ఇన్ చార్జ్ జిఎం తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్



**మణుగూరు, విశాలభారతి :** మణుగూరు ఏరియా సింగరేణి కార్మిక నాయకులు హెచ్ఎంఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు అమరుడు కొడిపెల్లి శ్రీనివాస్ తృతీయ వర్థంతి బుధవారం నాడు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు, ఈ సందర్భంగా జరిగిన సంతాప సభ మరియు రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా ఏరియా ఇన్ చార్జ్ జిఎం తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ,విశిష్ట అతిథిగా హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు, ముందుగా శ్రీనివాస్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాటలలో ముక్కుసూటితనం చేతలలో పది మందికి మేలు చేయాలని తపన కలిగిన వ్యక్తిగా, సింగరేణి కార్మికుల సమస్యల పరి ష్కారం పట్ల చురుకైన పాత్రను పోషించడమే కాకుండా రెండవ దశ తెలంగాణ ఉద్యమంలో, అంబేద్కర్ ఆశయ సాధకునిగా కూడా తన వంతు కర్తవ్యం గా మణుగూరు ఏరియాలో నిర్వ హించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాత్ర మరువలేనిది అన్నారు, తృతీయ వర్ధంతి సంద ర్భంగా శ్రీనివాస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి దాతల నుండి సేకరించిన రక్తాన్ని ఖమ్మానికి చెందిన తల సేమియా సికిల్ సెల్ సొసైటీ వారికి అందజేయటం ఒక బృహత్తర కార్యక్రమంగా వారు అభివర్ణించారు. రక్త దాతలకు అతిథు ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఏరియా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అనంతరం సహ పంక్తి భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఏరియా ఎస్ ఓ టూ జిఎం డి శ్యాంసుందర్, ఓసి-2 మేనేజర్ కే సురేష్ కుమార్, ఏరియా ఎస్సీ ఎంప్లాయిస్ లైజన్ ఆఫీసర్ ఎం నరసింహారావు, సింగరేణి అధికారుల సంఘం ఏరియా నాయకులు దావులూరి శ్రీనివాస్,సింగరేణి వైద్యులు, బంధుమిత్రులు, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారాలని అరికట్టాలి

▶▶ అనుమతి లేని ప్రైవేట్ కాలేజీలు, పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**అశ్వాపురం, విశాలభారతి:** ప్రైవేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారాలని అరికట్టాలనీ ఏ ఎస్ ఎఫ్ ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి అన్నారు. బుధవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్య వ్యాపారం చేస్తూ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని, సీఎం రేవంత్ రెడ్డి , ఈ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీనీ అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ఎన్నికల హామీలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేయాలని అన్నారు. నియోజకవర్గ మండల పట్టణ కేంద్రంలో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలను ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తించి సీజ్ చేయాలని అలాగే ప్రభుత్వం నిబంధనలను పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) పక్షాన డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టే విధంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షే మానికి కృషి చేయాలని విద్యార్థులకు ప్రభుత్వ విద్యను మరింత అందుబాటులోకి తీసుకు రావాలని, అలాగే ఫీజుల పేరిట ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరిక ట్టాలని, ఫీజుల నియంతన చట్టాన్ని కఠినంగా అమలు చేసి నిబంధనలు పాటించని విద్యాసంస్థలను సీజ్ చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయలును ముట్టడిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గ కార్యదర్శి, అక్కనపల్లి నాగేంద్రబాబు, మండల నాయకులు, రాజు, వెంకట్, రాము, రఘు,తదితరులు పాల్గొన్నారు



# నకిలీ పత్తి విత్తనాలు, ప్రభుత్వ నిషేధిత గడ్డి మందు సీజ్

▶▶ ముగ్గురు నిందితుల అరెస్టు నలుగురు నిందితులు పరార్

▶▶ కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ




**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో నకిలీ విత్తనాలను, నిషేధిత గడ్డి మందును జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు, పోలీసులు పట్టుకున్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వివరాల ప్రకారం జిల్లా టాస్క్ ఫోర్స్, తిరుమలగిరి, అర్వపల్లి పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టగా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 52 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, 300 లీటర్ల నిషేధిత గడ్డి మందు స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. రెండు కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని, నలుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. సుమారు లక్ష 25 వేల విలువైన 52 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, మూడు లక్షల యాభై వేల రూపాయల విలువగల 300 లీటర్ల నిషేధిత గడ్డి మందులను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. అదే విధంగా తిరుమలగిరి పట్టణానికి చెందిన సంకేపల్లి సోమిరెడ్డి, ఈదుల పర్రె తండకు చెందిన గుగులోత్ ప్రేమ్ కుమర్ అంధ్ర ప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రకు భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నట్టు తెలిపారు. పరారీలో ఉన్న నాగ మల్లేశ్వర్ రావు గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి నుండి తిరుమలగిరికి చెందిన అనంత రెడ్డి నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కోనుగోలు చేసి సోమిరెడ్డి, ప్రేమ్ లకు అమ్మగా వారు ఆ విత్తనాలను అధిక ధరలకు రైతులకు అమ్మడం కోసం తీసుకెళ్తూ పట్టుబడినట్టు తెలిపారు. రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే హెచ్చరించారు. ఈ సమావేశంలో సూర్యాపేట డీఎస్పీ రవి, నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి, తిరుమలగిరి, అర్వపల్లి ఎస్సైలు సత్యనారాయణ, యాకూబ్, సిబ్బంది ఉన్నారు.

Vishalabharathi Telugu Daily

విశాల భారతి

GENERAL NEWS

www.ishalabharathi.comy

epaper: vishalabharathi.comy

జనరల్ న్యూస్



గురువారం
6.06.2024
హైదరాబాద్

# గ్రూప్-1 పరీక్ష పకడ్బందిగా నిర్వహించాలి

- పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతులు లేవు
- పరీక్షా కేంద్రాల్లో అన్ని సదుపాయాలు. ▶▶ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్




**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో జూన్ 9న నిర్వహిం చనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష పారదర్శకంగా జరిగేలా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ -1 పరీక్షా నిర్వహణ పై చీఫ్ సూప రింటిడెంట్లు , రూట్ అధికారులు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ లతో ఏర్పాటు చేసిన సమావే శంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు , అదనపు కలెక్టర్ సి. హె చ్. ప్రియాంక, అదనపు ఎస్పీ ఎం. నాగేశ్వర రావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 9వ తేదీ న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో పకడ్బందిగా నిర్వహిం చాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అదేవిదంగా స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహ రించాలని సూచించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయ నున్న 32 కేంద్రాల్లో 9725 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిం చాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్ , త్రాగునీరు, టాయి లెట్స్ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్.పి సిఈ ఓ వివి అప్పారావు, డి.ఈ. ఓ అశోక్, యస్.వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్.కో ఆర్డినేటర్ డా" వెంకటేశమ్, పరీక్షల విభాగం పర్యవేక్షకులు పద్మ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై దాడులను అరికట్టాలి



**శాలిగౌరారం, విశాలభారతి:** ఏళ్ల తరబడి రాత్రినక పగలనక గ్రామీణ ప్రాంతంలో గ్రామీణ వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నామని,తమపై దాడులను చేయడాన్ని అరికట్టాలని జిల్లా సీనియర్ గ్రామీణ వైద్యులు వీపూరి పరాంకుశం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాలిగౌరారంలో మండలంలో గ్రామీణ వైద్యుల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో పరాంకుశం మాట్లాడుతూ IMA డాక్టర్ల దగ్గర ఐదు ఆరు సంవత్సరాలు శిక్షణ తీసుకుని మారుమూల గ్రామంలో వైద్య సౌకర్యం లేని గ్రామంలో డబ్బులు ఇచ్చినా ఇవ్వకున్నా వారికి ప్రథమ చికిత్సలు అందిస్తూ అవసర అయినప్పుడు ఐఎంఏ డాక్టర్ల వద్దకు పంపిస్తూ అనారోగ్యంభారీ నుండి కాపాడు తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నందుకు గ్రామ ప్రజలు మమ్మల్ని డాక్టర్లుగా పిలవబడుతున్నాము కానీ మేము డాక్టర్లము కాము గ్రామీణ వైద్య సేవకుల మాత్రమేనన్నారు.ఐఎంఏ డాక్టర్లు మాకు గురువులని మేము వారి శిష్యులం అన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వారు గ్రామీణ వైద్యుల పై దాడులు నిలిపివేయాలని, ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు చట్ట బద్ధత కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు దునక వెంకన్న, బండారు ధనుంజయ, మండల అధ్యక్షులు మాదు వెంకన్న, మహేష్, అశోక్, నర్సింహాచారి, శీలం శంకర్, వెంకట నర్సయ్య,దామెర్ల శ్రీనివాస్ దొనకొండ అంజి తదితరులు పాల్గొన్నారు.

## పాండవుల గుట్ట.. పొట్టి గుట్టలపై వేసిన 6000 సీడ్ బాల్స్




**చిగురుమామిడి, విశాల భారతి:** చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలొ డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ - నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ, ఎస్. యల్. యమ్.ప్రాజెక్టు ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి18 రకాల విత్తనాలతో 6000 విత్తన బంతులు (సీడ్ బాల్స్ )ని తయారుచేసి పాండవుల గుట్ట పొట్టి గుట్టలపై వేయడం జరిగింది. దీనివల్ల వర్షం పడినప్పుడు విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా తయారై రానున్న కాలంలో ఈ చెట్లు పండ్లు,కాయలు కాయడం వల్ల వన్యప్రాణులకు ఆహారంగా ఉపయోగపడుతుంది. వాటికి ఆహారం సమృద్ధిగా దొరకడం వల్ల రైతుల యొక్క పంట పొలాలు నష్టం చేయకుండా ఉండును.దీనివల్ల జీవవైవిద్యం పెంపొందించుకోవచ్చని అలాగే రైతులందరూ ఉన్న చెట్లను కాపాడుకుంటూ అందరూ పండ్లు, ఇతర మొక్కలను నాటుకోవడం వల్ల వర్షాలు అధికంగా కురుస్తాయని , వాతావరణంలో ఉన్న వేడిని మరియు పర్యావరణ కాలుష్యం తగ్గిస్తాయని పి.యు మేనేజర్ సింధు తెలుపడం జరిగింది . ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు రామారావు, విష్ణువు, రమేష్,సాయికిరణ్, తిరుపతి, శ్రీనివాస్,జితేందరరెడ్డి, మౌనిక, మమత, సోనీ, రజితమరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## కేసుల పరిష్కారానికి కృషి చేయండి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

**వనపర్తి విశాల భారతి:** జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేందుకు పోలీసులు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత సూచించారు. వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ , జిల్లా కోర్టు కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తితో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఈనెల 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించనున్నట్టు తెలిపారు. లోక్ అదాలత్‌లో పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ పడడం వల్ల కోర్టు ఫీజులు, సమయం వృథా కావన్నారు. ఈ నెల 8 న వనపర్తి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నందున జాతీయ లోక్ అదాలత్ సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ పడే విధంగా చూడాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదక్కా కేసులలో రాజీ పడేవారి శాతం పెంచాలని సూచించారు.



## ఎమ్మెల్యే వ్యూహం ఫలించింది



**వనపర్తి విశాల భారతి:** కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజం తెచ్చి నియోజకవర్గ ప్రజలందరికీ ఇంటింటికి వెళ్లి తట్టి కాంగ్రెస్ తోనే సబండ వర్గాలకు మేలు జరుగుతుందని చైతన్యం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి రాజకీయ వ్యూహం ఫలించిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి. వెంకటేష్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తో పాటు ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయడంతోనే భారీ మెజార్టీతో మల్లు రవి గెలిచారని అన్నారు. మల్లు రవి గెలుపు కోసం కృషి చేస్తున్న తరుణంలో ఎన్నో అవరోధాలు అడ్డొచ్చిన ఎవరిని పట్టించుకోకుండా తనదైన శైలిలో మల్లు రవి గెలుపు లక్ష్యంగా పనిచేసే మార్క్ వేసుకున్నారన్నారు. మల్లు రవి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడు ఎమ్మెల్యే మేఘారెడ్డి అని అన్నారు. మల్లురవిని పార్లమెంటుకి పంపించేందుకు కృషిచేసిన నియోజకవర్గ ప్రజలకు, ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కలిసి సమన్వయంతో పని చేద్దాం

- ఇంటి దొంగలే అనడం మీకు తగునా..?
- పక్కలున్న వాళ్ళ కల్లబొల్లి మాటలు నమ్మకండి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్



**వనపర్తి విశాల భారతి :** ఇంటి దొంగల వల్లే కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ తగ్గింది అనడం మీకు తగునా...! నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లురవి గెలుపు కోసం కృషి చేసింది మర్చి, కల్లబొల్లి మాటలు చెప్పే వాళ్ళ మాటలు విని దశాబ్ద కాలంగా పనిచేస్తున్న కార్యకర్తలను బహిరంగంగా ఇంటి దొంగలు అనడం సమంజసం కాదని, వెంటనే ఆ మాటను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్లు రవి గెలుపు కోసం కృషి చేస్తే మీరు చేసిన ప్రచారంలో బిజెపి పార్టీకి ఎందుకు లీడ్ వచ్చిందని పేర్కొన్నారు. పెబ్బేరు పట్టణంలో 823 ఓట్లు, గణపురం మండలంలో 1007 ఓట్లు , నీ సొంత మండలంలో 772 ఓట్లు , ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ వార్డులలో 550 ఓట్లు బిజెపి పార్టీకి లీడ్ కావడం జరిగిందన్నారు. ఇంటి దొంగలు అని పదేపదే కాంగ్రెస్ నాయకులను మనోవేదనకు గురి చేయొద్దని కోరారు. ఏదైనా పార్టీలో సమస్య వస్తే అంతర్గతంగా చర్చిద్దాం కాని, బహిర్గతంగా మాట్లాడడం సరైనది కాదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాయకులు కృషి చేస్తేనే మెజార్టీ వచ్చిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు నారాయణ, పెంటన్న, రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దివాకర్, సేవాద జిల్లా అధ్యక్షుడు గొర్ల జానకి రాములు పాల్గొన్నారు.



## కుంటుపడిన మణుగూరు మున్సిపాలిటీ

- సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి లా అక్కడే..?
- ఇష్టానుసారంగా ఇంటి పన్నులు పెంపు

**మణుగూరు, విశాలభారతి :** భద్రాద్రి జిల్లాలో రెండో అతి పెద్ద పట్టణం మణుగూరు, పేరుకు పెద్దదే గాని పట్టణంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా దర్శన మిస్తున్నాయని ప్రజలు వాపో తున్నారు. మణుగూరు పురపాలకానికి 17 ఏళ్లుగా పాలకవర్గం లేకపో వడంతో అభివృద్ధి కుంటుపడిందని స్థానిక ప్రజలు కోడై కూస్తున్నారు. మణుగూరు మున్సిపాలిటీ పై ప్రభుత్వం చొరవ చూపాలని పుర ప్రము ఖులు కోరుతున్నారు. మణుగూరు పురపాలకంలో సుమారుగా 20 వార్డులు ఉన్నాయి. పట్టణ జనాభా 50 వేల మంది ప్రజలకు పై చిలుకు నివసిస్తు న్నారు. అధికారుల పాలన కొనసాగుతుండడంతో పట్టణంలో వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా ఉంది.పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించడం లేదని,ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని పలువురు మండిపడుతున్నారు.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన వాహనాలు మూలన పడ్డా యని, వాటికి మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తీసుకువచ్చేం దుకు అధికారులు కనీస ప్రయత్నం కూడా చేయడం లేదని,దీంతో అవి త్రుప్పు పడుతున్నాయని ప్రజలు మండి పడుతున్నారు.మణుగూరు పాలక మండలి లేకపోవడంతో మునిసిపల్ అధికారులు ఇష్టానురీతిగా వ్యవహ రిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.వచ్చిన కమిషన్లతో మునిసిపాలిటీ అధికారులు ఇష్టానుసారంగా దండుకుంటున్నారని, ఇంటి పన్నులు ఇష్టాను రీతిలో పెంచుతూ,పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని ప్రజలు మండిప డుతు న్నారు. మణుగూరు మున్సిపాలిటీకి పాలకవర్గం లేక పోవడంతో మున్సిపల్ అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## మొక్కలు నాటిన గుండ్లపహాడ్ పంచాయతీ కార్యదర్శి




**పాలకవీడు, విశాలభారతి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాలకవీడు మండలం గుండ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి మద్దోజు బ్రహ్మచారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటికి ఒక మొక్కను నాటడం ద్వారా పర్యావరణాన్ని రక్షించుకోవచ్చు మరియు ఉష్ణోగ్రతని తగ్గించుకోవడానికి వర్షపాతం పెరుగుదలకు సామాజిక అడవుల ప్రోత్సాహం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

## మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహణ



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని మాత శివరాత్రి సందర్భంగా శ్రీ అఖండ మహా మృత్యుంజయ యజ్ఞ కార్యక్రమాన్ని వేద పండితుల ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెండి రాజుయజ్ఞ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్స్ సందగల్ల విజయ-సతీష్ గౌడ్, బొడిగ అరుణ-బాలకృష్ణ, మరియు క్షేత్ర కమిటీ భక్తులు బడుగు నరసింహ, డాక్టర్ వేముల, నరసింహ సుభాష్ గట్టు ప్రభాకర్ ఈశ్వరయ్య కృష్ణమూర్తి రవీందర్ గణేష్ సులోచన యమున అమృతమ్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రవణ కార్యక్రమానికి శ్రీకారం



**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలో గల లింగోజి గూడెం వద్ద ఉన్న దివిస్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కార్మికులు ఉద్యోగు లందరూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతిజ్ఞ చేశారు. భూ పునరు ద్ధరణ ఎడారీకరణ మరియు కరువు తట్టుకోవడం కొరకు అవగాహనపై ర్యాలీని మొబైల్ లో ఎగ్జిబిషన్ను కంపెనీ ఆవరణలో నిర్వహించడం జరిగిం ది. పర్యావరణ పరిరక్షణపై మరింత సమాచారాన్ని ఉద్యోగులందరికీ తెలి యపరచడం కోసం పర్యావరణ అవగాహన ఎగ్జిబిషన్ సెంటర్ నందు దృశ్య-శ్రవణ కార్యక్రమాన్ని నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో దివిస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ, పి శ్రీనివాస్, జనరల్ మేనేజర్ జి బాలకిషోర్, పి సుధాకర్, ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డివి రాఘవేంద్రరావు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రూప్ 1 పరీక్షను సజావుగా జరిగేలా చూడాలి


**వనపర్తి విశాల భారతి:** జూన్ 9న జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ పై బుధవారం ఐ.డి. ఒ.సి లోని సమావేశ మందిరంలో ఎగ్జాం చీఫ్ సూపరింటెండెంట్, పరీక్ష పరిశీలకులకు ఇచ్చిన ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు నిబంధనల్లో సూచించిన ప్రతి పదాన్ని క్షుణ్ణంగా చదవాలని సూచించారు. ఏ ఒక్క చిన్న తప్పు జరగడానికి వీలు లేకుండా జాగ్రత్తగా నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈసారి బయోమెట్రిక్ హాజరు తీసుకుంటున్నందున ఉదయం 9.30 నుండి అభ్యర్థులకు బయోమెట్రిక్ సజావుగా నిర్వహించాలని సూచించారు. సి.సి కెమెరాలు సరైన చోట పెట్టించడం, అవసరమైన మేరకు సిబ్బందిని నియమించుకోవడం, బెంచీలు, తాగు నీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. రీజినల్ కో- ఆర్డినేటర్ చంద్రశేఖర్ చీఫ్ సుపరిండెన్ట్ లకు ప్రొజెక్టర్ ద్వారా పరీక్షల నిర్వహణ, నియమ నిబంధనల పై అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రీజినల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, చీఫ్ సూపరింటెండెంట్ లు, అబ్జర్వర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**సైదాపూర్, విశాల భారతి :** హుస్నాబాద్ నుండి సైదాపూర్ మండలంలోని సర్వాయిపేట, పెరుకపల్లె తదితర గ్రామాల మీదుగా హుజురాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సు సేవలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు బస్సు సౌకర్యం కల్పించగా కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. దశాబ్దాల కాలంగా బస్సు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ఆర్టిసి అధికారులకు బస్సు వెయ్యాలని ఆదేశించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తుందని, మహిళలు బస్సుల్లో ప్రయాణించి సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆర్టీసీ అధికారులను, సిబ్బందికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు, ప్రముఖ సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, హుస్నాబాద్ మాజీసర్పంచ్ కేడం లింగమూర్తి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశవేణి రవీందర్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీట్‌లో అర్హత సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని హీనసాహెర్



**బాల్కొండ, విశాల భారతి:** ప్రభుత్వ కళాశాలలు కూడా ప్రైవేటు కళాశాలకు దీటుగా విద్యను అందించడంలో ఏమాత్రం తీసి పోకుండా ఉన్నాయని భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అబ్బ చిరంజీవి ఓ ప్రకటనలో తెలిపారు. దానికి నిదర్శనం భీమ్‌గల్ ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఇంటర్ చదివిన విద్యా ర్థిని హీనసాహెర్ కు నీట్ ఎంట్రెన్స్ లో 676 ర్యాంక్ రావడమని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అబ్బ చిరం జీవి మాట్లాడుతూ హీనసాహెర్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలో 1000 మార్కులకు 965 మార్కులను సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శ ంగా నిలిచిందని అన్నారు. మెడికల్ విద్యలో అర్హతను సాధించి కళాశాలకు మంచి పేరును అందించడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తి దాయకంగా నిలిచి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కీర్తి ప్రతిష్ఠలను అంది ంచిందని కొనియాడారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో సీట్ లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని సీట్లను సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మానసిక పరిస్థితి సరిగ్గా లేక ఉరి వేసుకున్న వృద్ధుడు



**బాల్కొండ,విశాలభారతి:** మానసిక పరిస్థితి సరిగ్గా లేక ఒకరు మృతిచెందిన సంఘటన భీమ్‌గల్ మండలం పూరాణిపేట్ గ్రామంలో చోటు చేసుకుంది. మండలంలోని పూరాణిపేట్ గ్రామానికి చెందిన మల్లెల నడిపి నర్సయ్య (76) చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు భీమ్‌గల్ ఎస్సై హరి బాబు తెలిపారు. ఎస్సై హరి బాబు తెలిపిన వివరాల ప్రకారం మృతునికి గత కొన్ని రోజులుగా మానసిక పరిస్థితి సరిగ్గా లేకపోవడం వల్ల ఈ ఘటన జరిగిందని అన్నారు.మృతుని భార్య మల్లెల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎలక్ట్రిసిటీ శాశ్వత ఆర్టిజన్ ఉద్యోగులుగా గుర్తించండి

▶▶ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఈశ్వరరావు



**వనపర్తి విశాల భారతి :** యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ **UEEU-(CITU)** వనపర్తి సర్కిల్ జనరల్ బాడీ సమావేశం సిఐటియు ఆఫీసులో ఎల్ ఆనంద్ గౌడ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర్ రావు పాల్గొని ప్రసంగించారు. వనపర్తి సర్కిల్లో సబ్ స్టేషన్ నిర్మాణానికి భూములను ఇచ్చినటువంటి వారికి శాశ్వత ఉద్యోగం ఇస్తామని అధికారులు చెప్పినప్పటికీ కార్యరూపం దాల్చలేదని అదేవిధంగా ఆర్టిజన్స్ గా గుర్తించడానికి అన్ని అర్హతలు ఉన్నటువంటి వారు ఉన్నారు. కాంట్రాక్టర్లు అధికారులు నిర్లక్ష్యం వలన నష్టపోయారు అని అన్నారు. పీస్ రేట్ కార్మికులకి కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగస్తులకి చాలా పని ఒత్తిడి ఉంది సర్వీస్ల కనుగుణంగా ఉద్యోగ నియామకాలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి యూనియన్ గౌరవాధ్యక్షులు పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ గత ప్రభుత్వము విద్యుత్ ఉద్యోగులపై అనేక రకాలు పని ఒత్తిడి కి గురిచేసింది ఆర్టిజన్ రెగ్యులర్ చేస్తా అని చెప్పి చేయలేదు అని వాపోయారు. ఈ సమావేశంలో కంపెనీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏ. మోహన్, సర్కిల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. మస్తాన్, బాలరాజు, కోశాధికారి ఆనంద్ గౌడ్ నాయకులు నరసింహ, వివేక్, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

▶▶ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపు

**సూర్యాపేట, విశాలభారతి:** జూన్ 15,16,17 తేదీల్లో పెన్పాడు మండల కేంద్రంలో జరుగు సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో మడ్డి అంజిబాబు అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి నెమ్మాది ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మోడీ రెండు దఫాలు ప్రధానిగా పరిపాలన చేసి అనుసరించిన విధానాల మూలంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో తన ప్రతిష్ట మసకబారిందన్నారు. మతం పేరుతో కులం పేరుతో రాజకీయాలు చేసిన మోడీని అయోధ్యలో వెనక్కి కొట్టడం శుభ పరిణామం అన్నారు. 400 సీట్లు వస్తాయని విస్తృత ప్రచారం చేసిన మోడీకి సొంతంగా మ్యాజిక్ ఫిగర్ కూడా రాలేదన్నారు. దేశంలో తనకు ఎదురు లేదని ముచ్చటగా మూడోసారి 400 సీట్లతో అధికారంలోకి వస్తావని విర్రవీగిన మోడీకి దేశ ప్రజలు తగిన తీర్పునిచ్చారని అన్నారు. కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతతత్వ విధానాలతో దేశంలో ప్రజాస్వామ్యం మంట గెలిచే ప్రమాదం ఉందన్నారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ మండల నాయకులు నెమ్మాది అడివయ్య, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి,కొండమిది రాములు, నెమ్మాది లక్ష్మమ్మ, ఇరుగు రమేష్ ,బుచ్చి రాములు, గోపాల్ దాసు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు అన్నదానం చేసిన విద్యార్థులు



**సూర్యాపేట, విశాలభారతి:** కన్న తల్లిదండ్రులకు పట్టెడన్నం పెట్టలేని ప్రస్తుత ఈ సమాజంలో తన చిన్ననాటి స్నేహితుడి జ్ఞాపకార్థం మిత్రులు అన్నదానం చేసి అందరిచే శభాష్ అనిపించుకున్నారు. బాణోతు గోపి అనే విద్యార్థి అనారోగ్యానికి గురై ఈ ఏడాది ఏప్రిల్ 30 న అకాల మరణం చెందారు. అందుకు మిత్రుడి పుట్టినరోజు సంధర్భంగా పదవ తరగతి చదివే తోటి విద్యార్థులు ఆయన జ్ఞాపకార్థం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలోనీ యాచకులకు అన్నదానం చేశారు.

## జగదీష్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి

▶▶ జగదీష్ రెడ్డి చేసిన అవినీతిని బయటపెడతాను

▶▶ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**సూర్యాపేట, విశాలభారతి:** నైతిక విలువలు ఉంటే సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్గొండ ఎంపి ఎన్నికలో సూర్యాపేట నియోజకవర్గం నుండి 70 వేల మెజారిటీ లభించి ందని ఆయన అన్నారు. ఇప్పుడు సూర్యాపేట అసెంబ్లీకి ఎన్నిక నిర్వహిస్తే తాను లక్ష మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ అందించిన ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. గత పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో సూర్యాపేట జిల్లాలో ప్రతి శాఖలో అవినీతి పెరిగిందని అన్నారు. జగదీష్ రెడ్డి ఏనాడూ ఏ ఒక్క శాఖ మీద సమీక్ష జరపలేదని, ఒక ప్రణాళిక లేదని, చివరకు సూర్యాపేట మున్సిపాలిటీ లో కూడ ప్రణాళిక లేకుండా పాలన చేశారని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలో ప్రతి పథకంలో అవినీతి జరిగిందని, దళి తబంధు, బర్రెల పంపిణీ, పరిశ్రమల శాఖలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రతి శాఖలో జరిగిన అవినీతిని బయట పెడతామని అన్నారు. మున్సిపాలిటీ లో అక్రమ వెంచర్ లు చేశారని, ఇల్లు లేకున్నా ఇంటి నెంబర్ లు ఇచ్చారని తెలిపారు. సమావేశంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్ లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మావోయిస్టులే ప్రజల ప్రాణాలతో చలగాటం

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్ర పరిధిలో కొంగాల అడవి ప్రాంతంలో మావోయిస్టు అమర్చిన మందు పాతర పేలి అమాయకుడైన జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల యేసు మృతి చెందాడు. యేసు కుటుంబానికి న్యాయం చేయాలంటూ వాజేడు మరియు వెంకటాపురం మండల ప్రాంత ప్రజలు మావోయిస్టులకు వ్యతిరేకంగా జగనాధపురం వై జంక్షన్ నుండి హనుమాన్ సెంటర్ వరకు 4000 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మావోయిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ప్రజల సమస్యలపై ప్రజల కోసం పోరాడే మావోయిస్టులే నేడు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మావోయిస్టులు అమర్చిన మందు పాతర కారణంగా మృతి చెందిన ఇల్లెందుల యేసు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు



# కానరాని కాలువలు.. చినుకు పడితే చిత్తడే




**భద్రాచలం, విశాలభారతి:** పట్టణంలోని ప్రధాన రహదారులు నడుమ ఉన్న పెద్ద పెద్ద కాలువలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూ కబ్జాలకు పాల్పడుతూ ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు. అందులో భాగంగానే పెద్ద పెద్ద తూములను కూడా కొలిసి కొన్నవారికి ఎక్కువ భూమిగా చూపించి ఆక్రమణకు పాల్పడుతున్నారు. గతంలో ఎంత వరద వచ్చినా కాలువల వెంబడి తూముల నుండి వర్షపు నీరు రోడ్లమీదకు రాకుండా పల్లపు ప్రాంతాలకు పోయేది కానీ నేడు పెద్దపెద్ద తూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇదే అదునుగా భావించి భూ క్రయ విక్రయాలకు పెద్ద పీట వేశారు సెంటు రెండు సెంట్లు ఉన్న భూమిని కూడా పక్కనే ఉన్న తూముని కలుపుకొని పెద్దగా ఉన్న భూభాగాన్ని కూడా వాళ్ల భూమిలో కలుపుకొని అమ్మేవారికి చూపించి అధిక మొత్తంలో డబ్బులను గుంజేసుకుంటున్నారు. దానివలన చినుకు పడితే భద్రాచలంలో మురికి నీరు వర్షపు నీరు రోడ్లపైన ఏరులై పారుతుంది. వాహనాదారులకు ప్రజలకు దాటేందుకు అనేక అవస్థలు పడేటువంటి పరిస్థితి దాపురించింది. అందుకనే అధికారులు తక్షణమే ఈ సమస్యని పరిష్కరించే విధంగా తూముల వద్ద డ్యాముల వద్ద బహుళ అంతస్తుల నిర్మాణాలు చేసి ప్రభుత్వ డ్యాములను తూములను భూభాగాన్ని ఆక్రమించి కట్టిన కట్టడాలను సర్వే చేసి ఆ కట్టడాల పైన తగు చర్యలు తీసుకోవాలని తూములను కాపాడాలని తూముకు కేటాయించిన భూమిని ప్రభుత్వం అధికారులు స్వాధీనపర్చుకొని వాటిపైన కలవట్లు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# చట్టం మాకు చుట్టమే అంటున్న మట్టి మాఫియా



- పాకాల చెరువులో రెచ్చిపోతున్న నల్లరేగడి మాఫియా.
- ట్రిప్ ట్రాక్టర్ మట్టి కి 800 నుండి 1000 వరకు వసూల్.
- పగలు రైతులకు రాత్రి ఇటుక బట్టీలకు.
- రాత్రి ట్రాక్టర్లతో భయమేస్తుంది అంటున్న గిరిపురం గ్రామస్తులు.
- అరకోర పర్మిషన్లతో చెరువును తవ్వేస్తున్న జెసిబి ఓనర్లు.

**మరిపెడ, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోనీ వెంకంపాడు గ్రామం లోని పాకాల చెరువు నుండి అక్రమంగా "రేగడి" మట్టి తరలిస్తూ మాఫియా జో రు చూపిస్తుంది.ఎటువంటి అదురు బెదురు లేకుండా రెండు జేసీబీ ల సహాయం తో పదు ల సంఖ్యలో ట్రాక్టర్లతో చెరువులోని రేగాడి నీ పంట పొలాల్లోకి తరలిస్తున్నామంటూ నమ్మబలుకుతూ ఇండ్లలకు,మరియు ఇటుక బట్టీలకు తరలిస్తూన్నారు. ఒక్కో ట్రాక్టర్ మట్టి కి 800 నుండి 1000 రూపాయల వరకు రైతుల దగ్గర వసూల్ చేస్తూ లక్షల రూపాయ లు గడిస్తున్నారు. దాదాపుగా నెల రోజుల నుండి ఈ తంతు నడుస్తుందని శనివారం, ఆది వారం అయితే పరిస్థితి మరి దిగజారి పోతుందని ట్రాక్టర్ డ్రైవర్లు నిద్రలు లేకుండా ఎక్కు వ ట్రిప్పుల మట్టిని తరలిస్తూ అధిక పైసలు సంపాదించాలని ఈ ఆత్రుతలో గిరిపు రంలో ఉన్న రోడ్డుపై వేగంగా ట్రాక్టర్ నడుపుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గిరిపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రులు కూడా దందా కొనసాగిస్తున్నా రని అది కారులు ఇక్కడికి వచ్చే సమయానికి ముందే సమాచారం వస్తుండడంతో అంత గప్ చుప్ ఐ వారు వెళ్ళాక మరల ఈ దందాను కొనసాగిస్తున్నారని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తు న్నారు. అధికారులు ఇక్కడికి వస్తుంది వారికి ఎలా తెలుస్తుంది అనేది మిలియన్ డాలర్ల ప్రశ్ననే


### అధికారుల పేర్లు చెప్పి దండుకుంటున్న మట్టి మాఫియా.!

ఏటువంటి అనుమతులు లేకున్నా రైతులకు పంట పొలాల్లో తరలిస్తున్నామంటూనే రాత్రి వేళలో మరిపెడ బంగ్లా, మరియు గిరిపురం దగ్గర్లోని ఓ ఇటుక బట్టీలకు పెద్ద ఎత్తున అక్రమంగా రేగడిని తరలిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే కాకుండా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో భూములు కౌలుకు తీసుకొని పెద్ద ఎత్తున రేగడిని ఇటుక బట్టీల కోసం డంపుచేస్తున్నట్టు తెలుస్తుంది. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడడమే కాకుండా నల్ల మట్టి అడుగు వరకు తీయడంతో ఒండ్రు మట్టి లేకపోవడం వల్ల వర్షాకాలంలో సైతం నీళ్లు ఎంత ఉన్నా వెంటనే అడుగంటి పోయే ప్రమాదం ఉన్నట్టు రైతులే చెప్పుకొస్తున్నారు. ఈ వ్యవహారం పట్ల అధికారులు స్పందిస్తారో లేదా చార మామూలు గానే వదిలేస్తారో వేచి చూడాలి మరి.



## కబ్జా కోరల్లో ఘనపూర్ చెరువు

- చెరువులు దర్జాగా కబ్జాలు
- పైసలిస్తే భూమి పట్టా ఎక్కినట్లే



**డిచ్ పల్లి విశాల భారతి:** డిచ్ పల్లి మం డల కేంద్రంలోని ఘన్పూర్ గ్రామ రాజరా జేశ్వర చెరువు భూమిని దర్జాగా కబ్జాలు చేస్తున్నారు. ఇలాగే చెరువు కబ్జాలకు గుర వుతే ఒక గుంటలాగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు ఎకరాల కొద్ది భూమిని కబ్జా చేస్తూ అక్రమి స్తున్నారని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున సర్వే ప్రకారం ఆర్టిసి షికం భూమి చెరువును సర్వే చేసి కబ్జాలకు గురికాకుండా చూడాలని డిచ్ పల్లి తాహాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ షికం భూమిని కబ్జా గురించి పలుమార్లు తాహాసిల్దార్ కు విన్నవించిన ఇప్పటికి సర్వే చేసిన సందర్భాలు లేవు. ఇప్పటికైనా అధి కార యంత్రాంగం చొరవ తీసుకుని ఘనపూర్ చెరువును కబ్జా కోరల నుం డి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. తాము ప్రభుత్వానికి ఘనపూర్ గ్రా మ చెరువుకు కందకాలు తీయడానికి గ్రామ కమిటీ అభివృద్ధి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయ నున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన సామాజిక కార్యకర్తలు



**పాలకీడు, విశాలభారతి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల లోని విధ్యానగర్ గ్రామంలో పలువురు సామాజిక కార్యకర్తలు రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు ఎక్కువగా ఉంటేనే పర్యావరణం జీవకోటికి అనుగు ణంగా ఉంటుందని, ఎండలు ఎక్కువగా ఉండవని ఇప్పుడు ఎండాకాలం ఉష్ణోగ్రత 45 డిగ్రీలు అంతకంటే ఎక్కువ ఉండడానికి ముఖ్య కారణం రోజుకు లక్షల్లో చెట్లను నరికి వేయటమేనని అందుకు ప్రతి ఒక్కరం సంవ త్సరానికి పదికి పైగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని పేరుపేరునా కోరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వా హకులు చారగుండ్ల సైదులు, దేవిరెడ్డి నాగిరెడ్డి, వెన్నం సురేష్, కొణతం కిరణ్ రెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, అంజి, ఇంజమూరి శ్రీకాంత్, ఎడవెల్లి నర్సిరెడ్డి, వడ్డెగాని జగదీష్, గోపాలకృష్ణ, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## బిజెపితో కుమ్మక్కైన బిఆర్ఎస్



**పాలకీడు, విశాలభారతి:** సిపి ఐ కార్యాలయం ప్రజా భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మెజారిటీ ఎంపీలు స్థానాలు గెలవకుండా కుట్ర పన్నిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పారని, చెడపకురా చెడేవు అన్న సూక్తి బిఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోయిందని బిజెపిని గెలిపించే క్రమంలో తన పార్టీ పూర్తిగా తెలంగాణలో తుడిచిపెట్టుకుపోతుందన్న విషయాన్ని కెసిఆర్ గ్రహించలేకపోయారని 80 వేల పుస్తకాలు చదువుకున్నట్టుగా ప్రచారం చేసుకుంటున్న అపర మేధావికి ఇంత చిన్నవిషయం ఎలా కట్టలేదని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపికి వ్యతిరేక పవనాలు వీచినప్పటికీ తెలంగాణలో నాలుగు సీట్లు ఎక్కువ వచ్చేసరికి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతున్నారని బిజెపికి 8 సీట్లు రావడం బిఆర్ ఎస్ పెట్టిన బిక్ష అని మరువ రాదని దక్షిణాదిలో పాగా వేస్తామని ఎన్నికల ముందు బిజెపి బీరాలు పలికిందని గత లోక్సభ ఎన్నికల్లో దక్షిణ భారతదేశంలో 29 సీట్లు సాధించారని తిరిగి మరల అవే 29 స్థానాలు సాధించారు తప్ప అదనంగా ఒక సీటు కూడా సాధించలేదని, ఉత్తరభారతదేశంలో 60 సీట్లు పోగొట్టుకొని సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే మెజారిటీ లేక చంద్రబాబు నాయుడు నితీష్ కుమార్ల దయాదాక్షిణ్యాలతో ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

## రఘువీరన్న నల్లగొండ ప్రజల గొంతుకగా నిలవాలి



**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంటు అభ్యర్థిగా కుందూరు రఘువీ రన్న అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు సిపిఎం పార్టీ మండల కమిటీ తరఫున అభినందనలు తెలియజేస్తు న్నామని ఆయన అన్నారు. సిపిఎం పార్టీ తరపున ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీరన్న గెలుపు కోసం కృషిచేసిన కాంగ్రెస్ సిపిఎం సిపిఐ నాయకులకు కార్యకర్తలకు మరియు మండలంలో అత్యధిక మెజార్టీ అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మతోన్మాద బిజెపిని నియంతృత్వ అవినీతికర బి ఆర్ ఎస్ ను మట్టికరిపించి తెలంగాణలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించడం జరిగిందని ఉమ్మడి నల్లగొండ జిల్లా పోరాటాల జిల్లా అని ఈ జిల్లాలో బిజెపికి టిఆర్ఎస్ ను బొంద పెట్టడం జరిగిందని ఇది శుభసూచకమని ఆయన అన్నారు గెలుపుతో పొంగిపోకుండా నిరంతరం నల్లగొండ ప్రజల సమస్యలపై పార్లమెంటులో గళం వినిపించి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు.

## పపంచ పర్యావరణ దినోత్సవ వారోత్సవాలు




**బాల్కొండ,విశాలభారతి:** పపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పచ్చదనం పరిశుభ్రత వారోత్సవాలలో భాగంగా భీమ్‌గల్ మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో అమృత సరోవర్ సైట్ ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ సందర్శించారు. అనంతరం మొక్కలు నాటి,సంబంధిత సిబ్బందికి ఇంకుడు గుంతల నిర్మాణం, మొక్కల పెంపకం,వర్మీ కంపోస్టు తయారీ ప్లాస్టిక్ వ్యర్థాల నిరోధం పై ఆయన అవగాహన కల్పించారు. ఈ వారోత్సవాల్లో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, స్కూళ్లు అంగన్వాడీ కేంద్రాలు,కమ్యూనిటీ స్థలాలు,పబ్లిక్ స్థలాలు,రోడ్డులు,వీధులు అన్నింటిలో క్లీనింగ్ కార్యక్రమాలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో నర్సయ్య,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,సంబంధిత పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ సదస్సును జయప్రదం చేయండి



**బూర్గంపాడు, విశాలభారతి:** గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాళ్లు అనే అంశంపై రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల పరిధిలో తాళ్ల గుమ్మూరు, పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కార్మికులను సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర సదస్సుకు గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు సీతక్క హాజరవుతున్నారని అన్నారు. జూన్ 10న, బూర్గంపాడు మండలంలో నెల రోజులు ఉపాధి పర్యటనలు చేస్తూ వారి సమస్యల్ని తెలుసుకోవడం జరిగిందన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కనీసం మంచినీటి వసతి కా, పని ప్రదేశంలో టెంట్లు, ఆటో చార్జీలు, పనిముట్లు, పనిలో గాయాలు అయిన వారికి మెడికల్ బిల్లు ఇవ్వట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాధవి, తిరపతమ్మ, గోపాలరావు, భాస్కరరావు, విజయలక్ష్మి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు

- ప్రజల తీర్పును గౌరవిస్తున్నం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి



**బాల్కొండ,విశాలభారతి:** ఇటీవలే జరిగిన నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.జీవన్ రెడ్డిని ఓడించారని వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి ఆరోపించారు. బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామంలో జీవన్ రెడ్డికి ప్రజలు అందించిన ఆదరణను చూసి ఓర్వలేని బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటి కావడం వల్ల బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓట్లు బీజేపీ పార్టీ అభ్యర్థికి గంప గుత్తగా వేశారని ఆరోపించారు. మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి పాలు అయినప్పటికీ నైతిక విజయం మాత్రం కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. వేల్పూర్ మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్,రాజేశ్వర్, నరేందర్, నర్సయ్య, రమణ,చరణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహర్షి స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి



**మహబూబాబాద్ విశాలభారతి:** పట్టణంలో స్థానికంగా ఉన్న మహర్షి పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, ఎలాంటి అనుమతులు లేకుండా, విచ్చలవిడిగా తాము నిర్ణయి ంచిన రేటు ప్రకారం పుస్తకాలు, నోట్ బుక్స్ ,టై బెల్ట్,యు నిఫామ్స్ అమ్ముతున్నారని, వెంటనే ఆ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని SFI జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోతు సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. ఇదేమిటి అమ్మడం నేరం అని ప్రశ్నిస్తే ? - మీరేం చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారి రా మారావు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడా రు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ స్కూళ్లపై ఉక్కు పా దం మోపాలని డిమాండ్ సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. పాఠశాలలో పునః ప్రారంభం కాకముందే పిల్లల తల్లిదండ్రు లకు తక్షణమే పాఠ్య పుస్తకాలు తీసుకోవాలని మెసేజ్ రూపం లో పంపిస్తు, పుస్తకాలు సకాలంలో తీసుకొని యెడల, పిల్లల అడ్మిషన్ క్యాన్సిల్ అవుతుంది అంటూ తల్లి దండ్రులను వేధిస్తు న్నారని, తాజాగా ప్రభుత్వం జారీ చేసిన సర్కులర్ లో ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు అమ్మ కూడాదని చెప్పిన ఉత్తర్వులను బేఖాతర్ చేస్తున్న మహర్షి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మహ బూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్స్ పై విద్యా ధికారులు స్పెషల్ రైడ్స్ చేయాలని ఆదేశాలను బేకతారు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాం డ్ చేశారు. లేని యెడల విద్యార్థులను సమీకరించి జిల్లా విద్యాశాఖ ఆపీసు ము ట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో SFI జి ల్లా నాయకులు సింహాద్రి,రాజేష్, వినయ్, చరణ్ పాల్గొన్నారు.

# GENERAL NEWS

Vishalabharathi Telugu Daily

విశాల భారతి

www.ishalabharathi.comy

epaper: vishalabharathi.comy

జనరల్ న్యూస్ 8

గురువారం 6.06.2024 హైదరాబాద్


# నీలం..నీకు నేనున్నా

- పార్టీ అండగా అండగా ఉంటది
- ఓడిపోయామనే బెంగ వద్దు
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడ్డారు
- బీఆర్ఎస్, బీజేపి కుమ్మక్కుతో మెదక్ చేజారింది
- నీలం మధుకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా



**పటాన్ చెరు,విశాలభారతి:** ఓడిపోయామనే బెంగ వద్దు. నీకు నేనున్నా, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మెదక్ అభ్యర్థి నీలం మధుకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గెలుపు కోసం కష్టపడి పని చేశారని, బీఆర్ఎస్ బిజెపితో కుమ్మక్కు అవ్వడంతో మెదక్ చేజారిందని చెప్పారు. ఓడిపోయామని బాధపడకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సీఎం సూచించారు. పార్లమెంట్ ఫలితాలు వెలువడిన సంధర్భంగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మంత్రి కొండా సురేఖతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఓటమి పట్ల బెంగ పడాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీలం మధును ధైర్యం ఇచ్చారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చెమటోడ్చి కష్టపడ్డారని, తృటిలో విజయం చేజారిందని తెలిపారు. ఓటమికి సంబంధించిన కారణాలను విశ్లేషణ చేసుకొని సమన్వయంతో ముందుకు వెళ్తూ ప్రజా పాలనలో ప్రజల మధ్య ఉండాలని కోరారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు



ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎస్సై వెంకటనారాయణ

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** యాచారం మండలంలోని చింతపట్లలో మనఊరు మనబడి స్థాపకులు మహ్మద్ సాబేర్ ఆద్వర్యంలో నెల రోజుల పాటు కొనసాగిన ఉచిత వేసవి ఇంగ్లీషు తరగతుల శిబిరం, వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ముఖ్య అతిధులుగా ఎస్సై వెంకట నారాయణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉచిత శిక్షణ శిబిరంలో నేర్చుకున్న అంశాలను వినియోగించుకోవాలని మెరుగైన ఆరోగ్యానికి ఆటల ఆవశ్యక తతో పాటు విద్యార్థులు ఉన్నతంగా ఎదిగాక సమాజాభివృద్ధికి ఏ విధంగా దోహదపడాలో వివరించారు. ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించిన మన ఊరు మన బడి బృందాన్ని అభినందించారు. భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని తెలిపారు. అనంతరం సాబేర్ మాట్లాడుతు శిక్షణ శిబిరాల్లో 60కి పైగా మంది విద్యార్థులు పాల్గొన్నారని అనుభవం గల ఉపాధ్యాయులు విద్యార్థులకు తరగతుల బోధనతో పాటు తను విద్యార్థులకు వాలీబాల్ శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించిన మన ఊరు మన బడి బృందాన్ని అభిన ందించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అనురుద్ర రెడ్డి మాట్లాడుతు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మన ఊరు మన బడి బృందాన్ని అభినందించారు. మన ఊరు మన బడి ఆద్వర్యంలో ప్రభుత్వ బడుల్లో చదువుతూ పదిలో, ఇంటర్ లో రాణించిన విద్యా ర్థులను శిక్షణ శిబిర విద్యార్థులకు తమ సేవలను అందించిన ఉపాధ్యాయులను ఎస్సై, సాబేర్ చేతుల మీదుగా సన్మాని ంచారు. కార్యక్రమంలో సెక్రటరి రాజేందర్ రెడ్డి, ఉపా ధ్యాయులు అంజయ్య, జహంగీర్, శ్రీకాంత్, శ్రీహరి, గ్రామ పెద్దలు ఇబ్రాహీం, సుధాకర్ రెడ్డి, భిక్షపతి, వేణు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎన్సీసి క్యాడేట్స్ అన్నిరంగాల్లో క్రమశిక్షణతో ముందుకు పోవాలి






లెఫ్టినెంట్ కల్నల్ శరత్.. ఘనంగా ముగిసిన ఎన్సీసి వార్షిక శిక్షణ శిబిరం

**సికింద్రాబాద్ ,విశాలభారతి:** ఎన్సీసి క్యాడేట్లు అన్ని రంగాల్లో క్రమశిక్షణతో ముందుకు దూసుకుపోవాలి వార్షిక శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవాల్లో లెఫ్టినెంట్ కల్నల్ శరత్ క్యాడేట్స్ కు సూచించారు. బుధవారం యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, సైఫాబాద్, ఉస్మానియా యూనివర్సిటీలో గత పది రోజుల పాటు జరుగుతున్న ఎన్సీసి వార్షిక శిక్షణా శిబిరం-%ఎ (ూూజ - ూజ%) ముగింపు ఉత్సవాల్లో శరత్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 3వ తెలంగాణ బెటాలియన్ ఎన్సీసి కమాండింగ్ ఆఫీసరు లెఫ్టినెంట్ కల్నల్ శరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 3వ, తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ శరత్, ప్రిన్సిపాల్ ప్రొ. లక్ష్మణ్ నాయక్ హాజరయ్యారు. పదిరోజుల పాటు క్యాడేట్లకు వివిధ అంశాలైన ఫైరింగ్, శారీరక-మానసిక దృఢత్వం, ఆయుధ శిక్షణ, మాప్ రీడింగ్,డ్రిల్, మహిళా స్వయం రక్షణ తదితర అంశాల్లో శిక్షణ పొందిన క్యాడెట్లను అభినందించారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన క్యడేట్లకు బహుమతులు అందించారు. ఎన్సీసి యూనిఫాం ధరించిన విద్యార్థులు భాధ్యత కల్గిన భావిభారత పౌరులుగా ఎదగాలన్నారు..క్యాంపు సంబందించిన ఏర్పాట్లు చేసిన ఎన్సీసి అధికారి డాక్టర్ పల్లాటి నరేష్ ను ప్రిన్సిపాల్ అభినంది ంచారు. కార్యక్రమంలో అసిస్టంట్ రిజిస్ట్రార్ బాలకృష్ణ, డాక్టర్ స్రవంతి ఎన్సీసి క్యాడేట్స్ పాల్గొన్నారు.



# ఈటల రాజేందర్‌కి అభినందనల వెల్లువ

**కూకట్ పల్లి , విశాలభారతి :** లోక్ సభ ఫలితాల్లో దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ మల్కాజిగిరి ఎంపీగా ఘన విజయం సాధించిన ఈటల రాజేందర్ ని కూకట్ పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.శామీర్ పేట్ లోని ఈటల రాజేందర్ నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఇతర బిజెపి నాయకులతో కలిసి పార్లమెంటు సభ్యులు రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనని శాలువతో సత్కరించారు.అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలో భారీ మెజార్టీ సాధించడం అభినందనీయం అన్నారు.గత రెండు నెలలుగా ఈటల రాజేందర్ విజయానికై శ్రమించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలుచుకుంటే పార్లమెంట్ ఎన్నికలో కూకట్ పల్లి నియోజకవర్గంలో బీజేపీ పోలింగ్ శాతం పెరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫాంలో లేని కాప్స్ని నమ్మవద్దు

- చర్లపల్లి ఎస్ఐ హరీందర్ గౌడ్..
- చర్లపల్లి పీఎస్ పరిధిలో దొరికిన నఖిలీ దొంగలు
- రిమాండకి పంపిన పోలీసులు..



**చర్లపల్లి,విశాలభారతి:** పోలీసులమని వసూల్లకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న చర్లపల్లి పోలీసులు.. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్నవారిని, బైక్ పై వెళుతున్న వారిని ఆపి చెక్ చేయాలని, తాము పోలీసులమని చెప్పి డబ్బులు దండుకుంటున్న ఇద్దరని చర్లపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. గత నెల 30న చర్లపల్లి సెంట్లల్ జైల్ సమీపంలో 68 ఏండ్ల నీలం రామారావు అనే వ్యక్తి బైక్ పై వెళుతుండగా కాశీ విశ్వనాథ్, దేవిదాస్ నాయక్ అనే ఇద్దరు వ్యక్తులు తాము పోలీసులమని చెప్పి చెకింగ్ చేసి, రామారావు దృష్టి మరల్చి అతని పర్స్ లో ఉన్న డబ్బును కాజేశారు. ఇంటికి వెళ్లి చూసుకోగా పర్సులో ఉన్న నగదు కనిపించలేదు. దానితో వెంటనే పోలీసులకు కంప్లైంట్ చేశాడు. కేసు నమోదు చేసిన చర్లపల్లి పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను పట్టుకుని బుధవారం నిందితులు ఇద్దరిని పట్టుకుని రిమాండ్కి తరలించామని సబ్ ఇన్స్పెక్టర్ హరిందర్ గౌడ్ తెలిపారు.. అలాగే యూని ఫాంలో లేని వారు పోలీసులమని చెబితే నమ్మవద్దని, వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 100 కి కాల్ చేయాలని కోరారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి అభినందనలు తెలిపిన భాస్కర్ రెడ్డి



**కూకట్ పల్లి, విశాలభారతి :** లోక్ సభ ఎన్నికల ఫలితాలు చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా గణ విజయం సాధించిన కొండ విశ్వ రెడ్డికి బిజెపి పార్టీ వివేకానంద నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.బుధవారం బంజారాహిల్స్ లోని కొండ విశ్వేశ్వర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో చాలా ఆనందంగా ఉందన్నారు.


# రాందేవ్ ఆసుపత్రికి ఎక్సలెంట్ ఇన్ ఎన్విరాన్మెంటల్ పర్ఫార్మెన్స్ అవార్డు




**కూకట్ పల్లి , విశాలభారతి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్పల్లిలోని రాందేవ్ ఆసుపత్రికి ఎక్సలెంట్ ఇన్ ఎన్విరాన్మెంటల్ పర్ఫార్మెన్స్ అవార్డు లభించింది. ఈ అవార్డును బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు (పర్యావరణ పవన్) వారు రాందేవ్ ఆస్పత్రి నిర్వహకులకు అందచేశారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాందేవ్ ఆసుపత్రికి బెస్ట్ హాస్పిటల్ అవార్డు చేసిన విషయం తెలిసింది. కాగా ఈ అవార్డును ఆసుపత్రి ఆయాలు వార్డ్ బాయ్ లకు అంకితం చేస్తున్నట్లు ఆస్పత్రికి నిర్వాహకులు విక్రమ్ దేవ్,మీరా రావు, ప్రశాంత్ రెడ్డి అపర్ణ రాహుల్ తెలియజేశారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాందేవ్ ఆసుపత్రికి అవార్డు రావడం పట్ల సీఈవో డాక్టర్ యోబు ఆనందం వ్యక్తం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- హెల్ప్ ఏజ్ ఇండియా అధికారి సాంబరాజు
- పర్యావరణ పరిరక్షణ - మొక్కల పెంపకం పై అవగాహన




**పటాన్ చెరు,విశాలభారతి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ, ఏషియన్ పెయింట్స్ సహకారంతో ఇంద్రకరణ్ గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎల్లబోయిన సాంబరాజు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం మానవాళి తక్షణ బాధ్యత అని చెప్పారు. వాతావరణ మార్పుల వల్ల మానవాళికి పెను ప్రమాదం ముంచుకొస్తుందనీ, అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, వరదలు, చలి తీవ్రత వంటి వాతావరణ మార్పుల వల్ల మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధునిక జీవనశైలి వల్ల, అవసరాలకు మించి సహజ వనరులను వాడటంతో భూమి, గాలి, నీరు కాలుష్యానికి బలవుతున్నాయన్నారు. భవిష్యత్తు తరాల కోసం బాధ్యతగా పర్యావరణాన్ని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది డాక్టర్ ధరావత్ వినోద్, ఎండి. అయాజుద్దీన్, శ్రీకాంత్ పాటిల్, ఇంద్రకరణ్ గ్రామ ప్రజలు కంతి దుర్గయ్య, మాందాడి సత్తిరెడ్డి, నాయి కోటి నారాయణ, టి శశిధర్ రెడ్డి, పద్మ, నిర్మల, ఊరడి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సార్ వేతనాలు ఇవ్వండి

- ఓయు బోదనేతర ఉద్యోగులు
- నేటికి విడుదల కానీ వేతనాలు



**సికింద్రాబాద్ ,విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ఉద్యోగులకు జాప్యం లేకుండా వెంటనే మే నెల వేతనాలు ఇవ్వాలని బుధవారం ఓయూ మూడు బోదనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యం లో ఓయూ రిజిస్ట్రార్ ప్రో.లక్ష్మీ నారాయణ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ద్వారా జరుగుతున్న జాప్యాన్ని నివారించి వెంటనే ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలు రాకపోవడం వల్ల ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీసీ తో మాట్లాడి పరిష్కరించాలని రిజిస్ట్రార్ ని డిమాండ్ చేశారు. రిజిస్ట్రార్ వెం టనే వీసీ దానకిషార్ తో ఫోన్ ద్వారా సంప్రదించడం జరిగింది. వీసీ వ్యక్తి గతంగా రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ ఫైనాన్స్ ని సచివాలయం లో కలిసి మాట్లాడడం జరిగింది. రిజిస్ట్రార్ మాట్లాడుతూ.బుధవారం సాయం త్రం సాయంత్రం లోగా వేతనాలు చెల్లించేవిధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఉద్యోగులు తెలిపారు.కార్యక్రమంలో ఉద్యోగ సంఘాలు ప్రతినిధులు పాల్గొన్నారు.

# కావ్య గెలుపులో పాలకుర్తిదే కీలక పాత్ర





- కావ్యకు పాలకుర్తి నుంచి భారీ మెజారిటీ
- ఫలించిన ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వ్యూహాలు
- పాలకుర్తి నుంచి 56,883 ఓట్ల మెజారిటీ

**పాలకుర్తి, విశాల భారతి :** ఎంపీ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్య భారీ విజయం సాధించింది. తండ్రి కడియం శ్రీహరి అడుగు జాడల్లో పయనిస్తూ మొదటిసారి పార్లమెంట్ లో అడుగు పెట్టబోతుంది. ఇక ఈ ఎన్నికల్లో కావ్య గెలుపు కోసం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్, భూపాలపల్లి, స్టేషన్ ఘన్ పూర్, పాలకుర్తి, పరకాల, వర్ధన్నపేట నియోజకవర్గాల నుంచి ఆమెకు పూర్తి మద్దతు లభించింది. ఈ 7 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన కావ్య గెలుపు నల్లేరు మీద నడకే అయింది. అయితే కావ్య గెలుపు కోసం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అహర్నిషలు కష్టపడ్డారు. ఎన్నికల ప్రచారంలో గ్రామగ్రామాన తిరుగుతూ కావ్యను గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను ఏ విధంగా మోసం చేశాయో, వారి మళ్లీ గెలిస్తే నష్టాన్ని వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.. ఓ క్రమంలో బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ గెలవబోతున్నారంటూ ప్రచారం జరిగినా దాన్ని తిప్పి కొడుతూ గెలిచేది కావ్యనే అంటూ కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపారు. అరూరి రమేశ్, సుధీర్ కుమార్ గెలిస్తే ప్రజలకు ఒరిగే ప్రయోజనం ఏమీలేదని, కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని విరివిగా ప్రచారం చేసారు. ఈ నేపథ్యంలోనే పాలకుర్తి నుంచి కడియం కావ్యకు భారీ మెజారిటీ లభించింది.

### 7 నియోజకవర్గాల్లో ఎంతెంత మెజారిటీ వచ్చిందంటే?

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్, భూపాలపల్లి, స్టేషన్ ఘన్ పూర్, పాలకుర్తి, పరకాల, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక వరంగల్ ఈస్ట్ తప్ప మిగతా అన్ని నియోజకవర్గాల నుంచి కడియం కావ్యకు మెజారిటీ లభించింది. ఇందులో భూపాలపలి నుంచి 42,6 86, వరంగల్ వెస్ట్ నుంచి 2,484, పాలకుర్తి నుంచి 56,883, స్టేషన్ ఘన్ పూర్ నుంచి 56,980, వర్ధన్న పేట నుంచి 33,693, పరకాల నుం చి 31,412 ఓట్ల మెజారిటీ లభించి ంది. ఇక వరంగల్ ఈస్ట్ నుంచి కడియం కావ్యకు ఎలాంటి మెజారిటీ లభించకపోగా ప్రత్యర్థికే 6,061 ఓట్ల మెజారిటీ లభించింది. ఇక మొత్తంగా కడియం కావ్య 2,18,77 ఓట్ల మెజారిటితో తన సమీప ప్రత్యర్థి అరూరి రమేశ్ పై గెలుపొందారు.

### పాలకుర్తి నుంచి 56,883 ఓట్ల మెజారిటీ

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో స్టేషన్ ఘన్ పూర్ కు కావ్య తండ్రి కడియం శ్రీహరి ఎ మ్మెల్యేగా ఉన్నారు. స్టేషన్ ఘన్ పూర్ నుంచి మొత్తం 96,672 ఓట్లు పోల్ కాగా కావ్యకు 56,980 ఓట్ల మెజారిటీ లభించింది. అయితే ఘన్ పూర్ కావ్య తండ్రి శ్రీహరి నియోజకవర్గం కావడంతో ఇక్కడ మెజారిటీ లభించడం పెద్ద విషయమేమీ కాదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇక మిగిలిన 6 నియోజవర్గాల్లో కూడా కావ్యకు మంచి మెజారిటీయే లభించింది. అందులో ముఖ్యంగా పాలకుర్తి నుంచి ఆమెకు 56,883 ఓట్ల మెజారిటీ లభించింది. ఇది 6 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలి చిన యశస్విని రెడ్డికి లభించిన మెజారిటీ కంటే ఎక్కువ. ఆ ఎన్నికల్లో యశస్విని రెడ్డి 47,634 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కానీ ఈ ఎంపీ ఎన్నిక ల్లో 9,346 ఓట్ల అధిక మెజారిటీని కడియం కావ్యకు కట్టబె ట్టారు. తాను ఎన్నికల్లో గెలిస్తే చాలు.. మిగతా వా ళ్లు ఏమైతే తనకేంటి అని వ్యవహారిం చే ఈ రోజుల్లో తన కంటే కూడా ఎక్కువ మెజారిటీ తీసుకొచ్చిన ఎమ్మె ల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పా లకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిపై ప్ర శంసల జల్లు కురుస్తోంది. పార్టీ కోసం, తమను నమ్ము కున్న వాళ్ల కోసం ఎంతవరకైనా వెళ్తా రని ఝా న్సీరెడ్డి, యశస్విని రెడ్డిలపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.



### ఝాన్సీరెడ్డి, యశస్విని రెడ్డికి సీఎం అభినందనలు



ఎంపీ ఎన్నికల్లో కడియం కావ్య గెలుపు కోసం కష్టపడి పని చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకర్గ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఎంపీగా భారీ మెజారిటీతో గెలుపొందిన కడియం కావ్య, మంత్రి కొండా సురేఖతో కలిసి ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నుంచి భారీ మెజారిటీని కట్టబెట్టిన అత్తాకోడళ్లపై సీఎం రేవంత్ ప్రశంసలు కురిపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇలాగే పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు.

# పీర్జాదిగూడ మేయర్‌పై ఆగిన అవిశ్వాసం





- అవిశ్వాసానికి క్రిమినల్ కేసే అడ్డంకా
- మళ్ళీ తేది వచ్చేది ఎప్పుడో
- మేయర్ అక్రమాలపై విచారణ జరపాలి.. కార్పొరేటర్ అమర్ సింగ్
- బ్యాంకాక్ లో మేయర్ శిబిరం
- దించే ప్రయత్నంలో వ్యతిరేక వర్గం.

**మేడిపల్లి, విశాలభారతి :** పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై ఆయన వర్గమే పెట్టిన అవిశ్వాస తీర్మానం ఆగింది. పూర్తి వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై ఆయన వర్గీయులు బుధవారం నాడు పెట్టిన అవిశ్వాస తీర్మానం నిలిచిపోయింది.

### అవిశ్వాసానికి క్రిమినల్ కేసే అడ్డంకా?

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై ఆయన వర్గీయులు బుధవారం నాడు అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. కానీ అనూహ్యంగా మేయర్ పై కార్పొరేటర్లు పెట్టిన చీటింగ్ కేసు నమోదు కావడంతో సీరియస్ గా తీసుకున్న న్యాయస్థానం కేసు పుర్వపరాలు తెలిసే వరకు అవిశ్వాసం పట్టోద్దని న్యాయ స్థానం సూచించింది.

### అసలేం జరిగింది.

పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు గాను 14 మంది కార్పొరేటర్లు 06 మే రోజున మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు నోటిస్ అందించారు. అయితే రెండు రోజుల అనంతరం కార్పొరేషన్ అభివృద్ధి కోసం సంతకాలు తీసుకుని అవిశ్వాస తీర్మానానికి వాడుకున్నారని ఆరోపిస్తూ మే 7 న నాలుగురు కార్పొరేటర్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు వ్రాతపూర్వకంగా లేఖ అందచేశారు. కానీ కలెక్టర్ సదరు లేఖను పరిగణలోకి తీసుకోలేదు దీంతో కార్పొరేటర్లు న్యాయ స్థానాన్ని ఆశ్రయించి కలెక్టర్ కు సదరు సంతాకలను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు.అదే సమయంలో తమ సంతకాలను ఫోర్జరీ చేశారని కార్పొరేటర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై ఐపీసీ 420 కేసు నమోదు చేశారు.కేసు నమోదు మేరకు సదరు కేసు పూర్వపారాలు తేలే వరకు ఏలాంటి అవిశ్వాసం పెట్టవద్దని మేడ్చల్ కలెక్టర్ నుండి అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి అందుకే బుధవారం నాడు జరగాల్సిన అవిశ్వాసం నిలిచిపోయింది.



### మేయర్ అక్రమాలపై విచారణ జరపాలి..
### ఆమర్ సింగ్, కార్పొరేటర్.

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడ్డారని కార్పొరేటర్ ఆమర్ సింగ్ అన్నారు. కేవలం తన అక్రమాలు ఎక్కడ బయటకు వస్తాయానే ఆందోళనరో మేయర్ అనేక అక్రమ పద్ధతులకు పాల్పడు తున్నరని అందులో భాగంగానే కార్పొరేటర్లను నాయనో భయానో మచ్చిక చేసుకుని టూర్ ల పేరితొ కాలయాపన చేస్తున్నారని మేయర్ గా జక్క వెంకట్ రెడ్డి తన పదవిని అడ్డుపెట్టుకుని చేసిన అక్రమాలపై త్వరలోనే విచారణ జరుగుతుందనే అశభావం వ్యక్తం చేశారు.

### నిబంధనలకు విరుద్దంగా అవిశ్వాసం ఆపేశారు.
### మేయర్ జక్క వెంకట్ రెడ్డి.



సభ్యులందరూ తమ అభీష్టం మేరకే అవిశ్వాసం తీర్మానం నోటిస్ పై సంతకాలు చేశారని కానీ కావాలనే కొందరు సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి తనపై తప్పుడు సంతకాలు చేశారని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. కలెక్టర్ తనకు లేని అధికారాలను ఉపయోగించి అవిశ్వాస తీర్మానం లేకుండా చేశారని. అదే సమయంలో తప్పుడు కేసులు నమోదు చేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చెయ్యాలని చూస్తున్నారని వాపోయారు.పీర్జాదిగూడ లో జరుగుతున్న అన్ని రకాల పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే మాకు న్యాయం జరుగుతుందనే ఆశిస్తున్నామని అన్నారు.

# నేటి నుంచి బడిబాట

- ఈనెల 19 వరకు నిర్వహణ
- వెల్లడించిన విద్యాశాఖ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** రాష్ట్రంలో ప్రభుత్వం స్కూళ్లలో అడ్మిషన్లు పెంచడంపై సర్కార్ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించనుంది. గురువారం నుంచి 19వ తేదీ వరకు ఈ కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా చేపట్టనుంది. కాగా ఈ బడిబాట కార్యక్రమాన్ని తొలుత జూన్ 1 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించాలని భావించింది. కానీ ఈ తేదీలను విద్యాశాఖ రీషెడ్యూల్ చేసింది. బడి బాటలో భాగంగా స్కూల్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్చేలా చూడాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సి ఉంటుంది. చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాల్లో కూడా చేర్పించాలని పేర్కొంది. కాగా బడిబాటలో భాగంగా కలెక్టర్ల నుంచి మొదలు డీఈవో, ఎంఈవో, హెడ్ మాస్టర్, టీచర్ వరకు ప్రతి ఒక్కరికీ ఒక్కో బాధ్యత అప్పగించారు. బడిబాటలో భాగంగా తొలిరోజు గురువారం గ్రామాల్లో పలు ఆర్గనైజేషన్లతో సమావేశాలు నిర్వహించి అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సిన బాధ్యత సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, ఏఏపీసీ మెంబర్లు, హెచ్ఎం, టీచర్లు, పేరెంట్స్ పై ఉండనుంది. 8 నుంచి 10 వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టి అంగన్ వాడీతో పాటు ప్రభుత్వ స్కూళల్లో అన్ని క్లాసుల వారీగా అడ్మిషన్లు పొందేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. 11న గ్రామసభ నిర్వహించి పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చడం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఇదిలాఉండగా వచ్చే నెల 12న పాఠశాల పునఃప్రారంభం కానుంది. 13న ఫౌండేషన్ లిటరసీ ప్రోగ్రామ్, లర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్, 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ డే అండ్ గర్ల్ ఎడ్యుకేషన్ డే, 18న డిజిటల్ క్లాసులు, ప్లాన్ టేషన్ పై అవేర్ నెస్ కల్పించనున్నారు. 19న స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# ప్రభుత్వం వెంటపడి పనిచేయిస్తాం

- రేవంత్.. మల్కాజ్ గిరి నా సీటని విర్రవీగాడు
- మహబూబ్ నగర్ సొంత జిల్లా అన్నాడు
- అయినా ప్రజలు గట్టి బుద్ధి చెప్పారు
- ఎంపీ ఈటల రాజేందర్



**విశాల భారతి, స్టేట్ బ్యూరో :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజిగిరి తన సీటని, మహబూబ్ నగర్ తన సొంత నియోజకవర్గమని విర్రవీగాడని, కానీ ప్రజలు ఆయనకు గట్టి బుద్ధి చెప్పారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల్లో యావత్ తెలంగాణ ప్రజానీకం మోడీని మూడోసారి ప్రధాని చేయాలని ఓటేశారన్నారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంకు 35 శాతానికి పెరిగిందన్నారు. భవిష్యత్తులో తెలంగాణకు బీజేపీయే ప్రత్యామ్నాయమని ఈటల చెప్పారు. గెలిచిన 8 మంది ఎంపీలు అపార అనుభవం కలిగిన వ్యక్తులని వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర సహాయ సహకారాలను తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తే.. వెంటపడి మరీ పనిచేయిస్తామని ఈటల స్పష్టంచేశారు. నెహ్రూ తరువాత మూడోసారి ప్రధాని కాబోతున్న వ్యక్తిగా మోడీ చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ తప్పితే అన్ని స్థానాల్లో సెకండ్ ప్లేస్ లో ఉన్నామన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు ఉంటే మల్కాజిగిరి, మహబూబ్ నగర్ లో ఎందుకు గెలవలేదో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఇండియా కూటమి అధికారం చేపడుతుందని వెకిలి మాటలు మాట్లాడుతున్నారని ఈటల ధ్వజమెత్తారు. బీజేపీతో పొత్తు పెట్టుకొని చంద్రబాబు ఎన్నికల్లో పోటీ చేశారని ఈటల చెప్పారు. చంద్రబాబును, నితీష్ కుమార్ ను కలుస్తామని కాంగ్రెస్ నేతలు అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారని ఈటల ఫైరయ్యారు. ఐదేళ్లు సంపూర్ణంగా సంకీర్ణ ప్రభుత్వం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో పేదవారికి సొంత ఇండ్లు కట్టించడం తమ బాధ్యత అని స్పష్టంచేశారు.

# సిఆర్ఐఎఫ్, టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాల్లో జాప్యం

- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం
- పనులు వేగంగా చేపట్టాలని అధికారులకు మార్గనిర్ధేశం
- నిధుల కొరత లేనప్పటికి పనుల్లో జాప్యంపై సీరియస్
- ఆరు రోజుల పాటు అమెరికా పర్యటనకు మంత్రి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** హైదరాబాద్ః దాదాపు రూ. 5 వేల కోట్ల పైచిలుకు నిధులతో నిర్మిస్తున్న నాలుగు టిమ్స్ పనుల్లో జాప్యం జరగడంపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉస్మానియా, నిమ్స్ , గాంధీ ఆసుపత్రుల్లో రోగుల తాకిడి ఎక్కువగా ఉందని వెంటిలేటర్ బెడ్స్ లేక సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని, వీలునుబట్టి వెంటనే సగం భవనమైన అందుబాటులోకి తీసుకువచ్చి సమాంతరంగా పనులు చేపట్టాలని అధికారులకు మార్గనిర్ధేశం చేశారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా రూ. 2 వేల కోట్ల నిధులతో నిర్మిస్తున్న సిఆర్ఐ ఎఫ్ పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే దాదాపు 70 శాతం పనులకు టెండర్లు పిలిచమని, మిగిలిన పనులకు టెండర్ ప్రక్రియను రెడీ చేసుకున్నామని ఎన్నికల నియమావళి కారణంగా టెండర్లు పిలవలేక పోయామని కోడ్ ముగిస్తున్నందున జూన్ 6వ తేదీ నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తామని మంత్రికి అధికారులు తెలియజేశారు. 50 వేల స్క్వేర్ ఫీట్ల స్థలంలో, 14 అంతస్తులుగా నిర్మిస్తున్న టిమ్స్ భవనాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవనాల నిర్మాణాలకు బ్యాంకులు లోన్లు ఇస్తున్నందున నిధుల కొరత లేనప్ప టికి పనుల్లో జాప్యం జరగడం పట్ల మంత్రి ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్.బీ నగర్, ఆల్వాల్ టిమ్స్ హాస్పిటల్ కు సంబంధించిన ఎన్.ఓ.సీ లను అడిగిన నాలుగు రోజుల్లోనే ఇప్పించానని ఏదైన సమస్య ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తానని మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.